# <u>సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **ది.07-05-2015 గురువారం** ఉదయం గం.10.30 ని.లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,
విజయవాడ, తేది: 29-04-2015.

సెక్రటరీ (FAC),
విజయవాడ నగరపాలక సంస్థ.

## <u>ఎ జెం డా</u>

1/2- ది.09-02-2015న జరిగిన సాధారణ, ది.04-03-2015న జరిగిన ప్రత్యేక (రెవిన్యూ - బడ్జెట్) మరియు ది.20-04-2015న జరిగిన ప్రత్యేక (క్యాపిటల్ - బడ్జెట్) సమావేశపు తీర్మానములను ధృవపర్చుట గురించి.

2/3 - విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/4 - శ్రీమతి షేక్ బీ జాన్ బీ, 36వ డివిజను కార్పోరేటరు గారు నైజాంపేట సెంటర్‌లో మసీదు ఎదురుగా అవుట్‌పాల్ డ్రైయిన్ ప్రక్కన గల ఖాళీ స్థలములో గతములో స్థానికులు షుమారు 20 వరకు బడ్డీకొట్లు పెట్టుకొని జీవనము సాగించేవారు. వాటిని గతములో తొలగించారు. ప్రస్తుతము ఖాళీగా ఉన్న ఆ స్థలము ఆక్రమణలకు గురిఅవుతోంది. కావున ఆ ఖాళీ స్థలములో విజయవాడ నగరపాలక సంస్థ వారు స్థానికుల భాగస్వామ్యముతో కొట్లు నిర్మిస్తే వి.యం.సి.వారికి ఆదాయము రావడముతో పాటు స్థానికులకు ఉపాధి దొరుకుతుంది అని ప్రతిపాదించిన మేరకు కౌన్సిలు వారు నెం: 321, ది.13-11-2014లో ఆఫీసు వారి రిమార్కులు కోరియున్నారు.

అందుపై సదరు స్థలమును పరిశీలించగా మసీదుకు ఎదురుగా అవుట్‌పాల్ డ్రైయిన్‌పాల్‌కు ఆనుకొని ప్రస్తుతము ఉన్న సిమెంటు రోడ్డునకు మధ్య 20'-0" వెడల్పున 100'-0" పొడవున ఖాళీగా ఉన్న స్థలము నందు ప్రస్తుతము పుష్‌కార్ట్స్ (తోపుడుబళ్లు) పెట్టుకొని వ్యాపారము చేయుచున్నారు. సదరు స్థలమునకు ఆనుకొని ఉన్న రోడ్డు మాస్టరు ప్లాను ప్రకారము 60'-0" వెడల్పు యున్నది. ప్రస్తుతము గ్రౌండు పై 60'-0" వెడల్పుగా యున్నది. సదరు స్థలము నందు తాత్కాలిక షాపులు నిర్మాణము చేయుటకు ఎటువంటి అభ్యంతరము లేదని తెలియపరచుచూ సదరు విషయమును కౌన్సిలు వారి ఆమోదము కోరుచూ ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.జి1-160642/2014)
(కౌన్సిల్ వారి తీర్మానము నెం.803, తేది:09-02-2015న పరిశీలనార్థము వాయిదా వేయడమైనది).

4/5- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని వివిధ ప్రాంతములలో నివసించుచున్న ఆక్రమదారులను తొలగించి, ప్రత్యామ్నాయముగా జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం. పథకము క్రింద జక్కంపూడిలో నిర్మించిన గృహ సముదాయములో ప్లాట్లను కేటాయించడమైనది.

సదరు ఇళ్లలో నివశించుచున్న వేరు వేరు మతాలవారు / సంఘాల వారు ప్రార్థనలు చేసుకొనుటకు స్థలములు కేటాయించవలసినదిగా కోరుచున్నారు. అయితే జక్కంపూడి లేఅవుట్ నందు చర్చి (480 చ.గ.లు), గుడి (416 చ.గ.లు), మాస్క్ (444 చ.గ.లు)లకు వేరు వేరు చోట్ల స్థలములు స్కెచ్‌లో చూపిన విధముగా గుర్తించబడి యున్నవి. ప్రార్థనా మందిరము, గుడి, మాస్క్‌ల కొరకు వేరు వేరు సంఘాలవారికి స్థలములు కేటాయించుటకు ఉన్న ఇబ్బందుల దృష్ట్యా, సదరు స్థలములను విజయవాడ నగరపాలక సంస్థ వారి ఆధీనములోనే ఉంచుకొని సదరు కాలనీలోని నివాసుల అభీష్టము మేరకు వారి

వారి మతాల వారి ఖర్చులతోనే నియమ నిబంధనల ప్రకారము చర్చి, గుడి మరియు మాస్క్‌లను నిర్మించుకొని ఎటువంటి వివాదము లేకుండా వారే నిర్వహించుకొనే విధముగా అనుమతించిన యెడల సదరు కాలనీలో నివసించు వారికి ఆధ్యాత్మిక కార్యక్రమములకు ఉపయోగపడును.

కావున జక్కంపూడి జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం. ఇళ్ల సముదాయములో చర్చి, గుడి మరియు మాస్క్‌ల నిమిత్తము గుర్తించబడిన పైన తెలిపిన స్థలములు నగరపాలక సంస్థ ఆధీనములోనే ఉంచుకొని ఆయా మతముల వారు సమిష్టిగా చర్చి, గుడి మరియు మాస్క్‌లను నిర్మించుకొని నిర్వహించుకొనుటకు అనుమతించు వాటిపై కౌన్సిలు వారి నిర్ణయము కోరుచూ ఉంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(ఆర్.సి.జి7-155139/2009)

(కౌన్సిల్ వారి తీర్మానము నెం.804, తేది:09-02-2015న పరిశీలనార్థము వాయిదా వేయడమైనది).

5/6 - విజయవాడ నగరములో అభివృద్ధి పనులు చేపట్టు నిమిత్తము 2014-2015 ఆర్థిక సంవత్సరమునకు 13వ ఆర్థిక ప్రణాళిక కమీషన్ వారు రూ.2283.99 లక్షల రూపాయలు సర్క్యులర్ నెం.6267/CDMA/13th FC/ADP/2010, తేది.08-08-2013 ద్వారా కేటాయింపులు చేయుటమైనది. సదరు కేటాయింపుల నుండి అభివృద్ధి పనులను గుర్తించి చేపట్టుటకు కౌన్సిలు వారి ఆమోదముతో (రిజల్యూషన్ నెం.17/265, తేది.28-02-2014) ద్వారా 2014-15 వ సంవత్సరమునకు వార్షిక అభివృద్ధి ప్రణాళిక ఆమోదము కొరకు కమీషనరు మరియు సంచాలకులు, పుర పరిపాలనా శాఖ, హైదరాబాదు వారికి పంపుట జరిగినది.

తదుపరి కమీషనరు మరియు సంచాలకులు, పుర పరిపాలిక శాఖ, హైదరాబాదు వారు సర్క్యులర్ నెం.6267/2010/13th FC/ADP, తేది.16-04-2015 ద్వారా రివైజ్డ్ వార్షిక అభివృద్ధి ప్రణాళిక పంపవలసినదిగా కోరియున్నారు. కావున, ఈ క్రింది పనులను గుర్తించి చేపట్టుటకు కౌన్సిలు వారి ముందు ఉంచటమైనది.

| క్రమ సంఖ్య | సర్కిల్ నెం. | పని వివరము | అంచనా విలువ రూ. లక్షలలో |
|---|---|---|---|
| 1. | W.D.-1 | 40వ డివిజన్‌లో టెలిఫోన్ ఎక్స్‌చేంజ్ ఆఫీస్ వెనుక DI పైప్ లైను వేయుట | 13.29 |
| 2. | W.D.-2 | 55వ డివిజన్‌లో నూజివీడు రోడ్డు నుండి ఆంధ్రప్రభ కాలనీ ELSR వరకు 400mm dia DI K9 పంపింగ్ మెయిన్ వేయుట. | 100.00 |
| 3. | W.D.-2 | అచ్యుతరామయ్య వీధి నుండి కేదారేశ్వరపేట వరకు 500mm dia DI K9 పంపింగ్ మెయిన్ వేయుట. | 331.30 |
| 4. | W.D.-3 | గంగిరెద్దుల దిబ్బ 46 MLD WTP మైత్రీనగర్ రోడ్డు జంక్షను నుండి పంటకాలువ రోడ్డు జంక్షను వరకు 700mm dia గ్రావిటి DI పైపు లైను వేయుటకు. | 900.00 |
| 5. | P.D.-2 | జక్కంపూడి, నైనవరం రైల్వే ట్రాక్స్ నుండి 20 MLD STP-1 వరకు 600mm dia DI పంపింగ్ మెయిన్ వేయుట (రైల్వే క్రాసింగ్స్‌తో కలుపుకొని). Rc.E9-119584/2015 | 410.00 |
| 6. | P.D.-2 | జక్కంపూడి, నైనవరం రైల్వే ట్రాక్స్ నుండి 20 MLD STP-2 వరకు 600mm dia DI పంపింగ్ మెయిన్ వేయుట (రైల్వే క్రాసింగ్స్‌తో కలుపుకొని). Rc.E9-119585/2015 | 510.00 |
| | | SLB కొరకు | 5.00 |
| | | DEABAS కొరకు | 14.40 |
| | | | **2283.99** |

అందుచేత పైన తెలిపిన 6 నెంబర్లు అభివృద్ధి పనులకు వార్షిక అభివృద్ధి ప్రణాళిక ఆమోదము కొరకు కమీషనరు మరియు సంచాలకులు, పుర పరిపాలనా శాఖ, హైదరాబాదు వారికి లేఖ వ్రాయుటకు కౌన్సిలు వారి అనుమతి కోరుతూ వచ్చిన ఆఫీసు సూచన చదవటమైనది.

**(Rc.V1-144464/2010)**

6/7 - విజయవాడ నగరపాలక సంస్థకు సంబందించిన అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ కేసులను, రెవిన్యూ సంబందిత సివిల్ మిస్‌లీనియస్ సెకండ్ అప్పీల్ (CMSA) కేసులు మరియు యితర ఆర్ధికపరమైన ముఖ్యమైన కేసులను వాదించుటకు కౌన్సిల్ తీర్మానము నెం. 489, తేది. 14-11-2014 ద్వారా శ్రీమతి జి.ఝాన్సీ, అడ్వకేటు వారిని విజయవాడ నగరపాలక సంస్థ స్టాండింగ్ కౌన్సిలుగా 31-01-2015 వరకు కొనసాగించుటకు సదరు తీర్మానములో ఆమోదించడమైనది.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నందు పెండింగ్‌లో వున్న సుమారు 136 సివిల్ మిస్‌లీనియస్ సెకండ్ అప్పీల్ కేసులు మరియు 34 యితర ఆర్ధికపరమైన ముఖ్యమైన కేసులను శ్రీమతి జి.ఝాన్సీ, అడ్వకేటువారే వాదించుచున్నందున మరియు ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ కేసులను వాదించుటకు ప్రభుత్వము వారు ఎవరిని నియమించనందున, రెవిన్యూ సివిల్ మిస్‌లీనియస్ సెకండ్ అప్పీల్ (CMSA) కేసులు, శ్రీమతి జి.ఝాన్సీ, అడ్వకేటు వారే చూచుటకుగాను, ఆర్ధికపరమైన ముఖ్యమైన కేసులు మరియు ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ కేసులను కూడా వాదించుటకుగాను హైదరాబాద్ నగరపాలక సంస్థ చట్టము 1955 నందలి సెక్షన్ 674 ననుసరించి శ్రీమతి జి.ఝాన్సీ, అడ్వకేటు వారినే స్టాండింగ్ కౌన్సిల్‌గా తేది.31-07-2015 వరకు కొనసాగించుటకుగాను కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.
(Rc.L3-137899/2011)

7/8 - శ్రీమతి చలసాని పద్మావతి, భర్త చలసాని వెంకటేశ్వరరావు మరియు యితరులు వారి అర్జీనందు పటమట గ్రామ ఆర్.ఎస్.నెం.193/1లో గల భూమిని 10 ప్లాట్లుగా విభజించుకొని 33 అడుగుల రోడ్డును ఏర్పాటు చేసుకొని యున్నామనియు సదరు ప్లాట్లకు లోపలకు వెళ్లుటకు రోడ్డు సౌకర్యము లేనందున ఎల్.పి. నెం.64/81లో దక్షిణము వైపున పార్కు స్థలము నుండి అప్రోచ్ రోడ్డు యివ్వవలసినదిగా జి.ఓ.ఆర్.టి.నెం.1193, తేది: 19-09-1991లో సూచించిన విధముగా ఎల్.పి.నెం.64/81లో ఓపెన్ స్పేస్ నుండి అప్రోచ్ రోడ్డు ఏర్పాటు చేయుటకు ఉత్తర్వులు యిచ్చుచూ సదరు రోడ్డు క్రింద పోయిన స్థలమునకు బదులుగా వారి స్థలము వదులుతామని సూచించి యున్నారనియు దాని ప్రకారమే వారు రోడ్డు క్రిందపోవు భాగమునకు సమానమగు భూమిని వారి ప్లాట్లు నుండి యిచ్చుటకు అభ్యంతరము లేదని తెలిపియున్నారు. కావున వారి రోడ్డునకు ఎల్.పి.నెం.64/81లోని ఓపెన్ స్పేస్ నుండి లోపలకు వెళ్లుటకు అప్రోచ్ రోడ్డును ఏర్పాటుచేసి వినియోగపు హక్కు కలుగచేయవలసినదిగా కోరియున్నారనియు సదరు ఓపెన్ స్పేస్ నుండి రోడ్డు ఏర్పాటు చేయుటకు పోవు స్థలము 122.83 చ.గ.కు బదులుగా ప్రస్తుతము వున్న ఎల్.పి.నెం.64/81 లోని ఓపెన్ స్పేస్ యిరు వైపులా ప్లాట్లు నెం.1 మరియు 10 నందు 61.75 + 61.75 వెరశి మొత్తము 123.50 చ.గ.స్థలమును నగరపాలక సంస్థ వారికి యిచ్చుటకు అంగీకార పత్రము సమర్పించియున్నారనియు,

ఇందుపై సమర్పించునదేమనగా సదరు అంశముపై లే అవుట్ అర్జీదారులకు అనుకూలంగా తీసుకొన్న నిర్ణయమును అంధ్రప్రదేశ్ ప్రభుత్వం G.O.Rt.No.1446 M.A. dt.3-12-2007 లో ర్యాటిఫై చేయగా సదరు విషయమును వ్యతిరేకించుచూ ప్రెసిడెంట్, బాపూజీ నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు గౌరవ ఉన్నత న్యాయస్థానమును ఆశ్రయించి సదరు పైన తెలిపిన ప్రతిపాదనను రద్దుపరచవలసినదిగా కోరుతూ W.P. No.908/03 దాఖలు చేసియున్నారు. సదరు W.P.లో ఆంధ్రప్రదేశ్ H.C వారి మధ్యంతర ఉత్తర్వులు W.P.M.P. No.1168/03 లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే జారీ చేయబడిన G.O.Rt. No. ను రద్దుపరచుచూ ఈ కార్యాలయముచే లేఅవుట్ దారులకు అనుకూలంగా చూపబడిన ప్రతిపాదనను రద్దుపరచవలసినదిగా ఆదేశించియున్నారు. సదరు ఆదేశముల మేరకు ఈ కార్యాలయము ఎండార్స్‌మెంట్ ది.22-1-2005 ద్వారా ఈ కార్యాలయముచే లే అవుట్ అర్జీదారులకు అనుకూలంగా తీసుకున్న నిర్ణయమును ఉపసంహరించుకొనడమైనది.

దరిమిలా ఇదే అంశముపై శ్రీ ఎం.వి.సుబ్రహ్మణ్యేశ్వర రావు గారిచే దాఖలు చేయబడిన అర్జీ ది.19-1-2007 న గల అర్జీని పురస్కరించుకుని ఈ కార్యాలయపు ఎండార్స్‌మెంట్ ఆర్.సి.జి.2-410/03 dt.4-4-2007న కొన్ని షరతులకు లోబడి సదరు ఎల్.పి.నెం.64/81 లోని ఓపెన్ స్పేస్ ద్వారా దారి ఇచ్చుటకు అంగీకరించియున్నారు. తదుపరి మరల ఈ ఉత్తర్వులను వ్యతిరేకించుచూ ప్రెసిడెంట్, బాపూజీ నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు గౌరవ ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానమును

ఆశ్రయించి W.P.No.7864/07 ను దాఖలు చేయగా సదరు ఉత్తర్వులలో ది.28-7-14 లో ఈ కార్యాలయపు ఎండార్స్‌మెంట్ ది.4-4-07 లో తీసుకున్న నిర్ణయం ఈ కార్యాలయపు ఎండార్స్‌మెంట్ ది: 17-4-07 ద్వారా రద్దు పరచబడినదని గౌరవ ఉన్నత న్యాయస్థానము వారికి తెలియపరచబడిన కారణముతో సదరు W.P.ను ముగించుట జరిగినది.

పై పరిస్థితులలో శ్రీమతి సి.హెచ్. పద్మావతి, భర్త: వెంకటేశ్వర రావు అను వారు పటమట గ్రామ ఆర్.ఎస్.నెం.193/1లో గల భూమిని 10 ప్లాట్లుగా విభజించుకొను నిమిత్తము సదరు స్థలమును దక్షిణ వైపున గల L.P.No.64/81 రీత్యా ఈ నగరపాలక సంస్థకు సంక్రమించిన పార్కు స్థలము నుండి దారి ఇవ్వవలసినదిగా సదరు దారికి బదులు సమానమగు భూమిని వారి ప్లాట్ల యందు ఇచ్చుటకు ఎటువంటి అభ్యంతరము లేదని కావున బాపూజీ నగర్ రోడ్డు L.P. 64/81 లో గల పార్కు స్థలము నుండి ఆర్.ఎస్. నెం.193/1లోని ప్లాట్లను అప్రోచ్ రోడ్డును ఏర్పాటు చేసుకొనుటకు అనుమతి ఇవ్వవలసినదిగా కోరియున్నారు.

పై అర్జీదారులు దాఖలు చేసిన అర్జీ ది: 20-10-14 అర్జీపై గతములో ఇదే అంశముపై జరిగిన వివిధ గౌరవ కోర్టులయందు జరిగిన వ్యాజ్యములను పురస్కరించుకుని ఈ విషయముపై తీసుకొను తదుపరి చర్య నిమిత్తము Standing Counsel, Hyderabad వారి అభిప్రాయం కోరగా వారి అభిప్రాయపు లేఖలో ఈ అంశముపై G.O.M.S. No.72 M.A. dt.20-2-2002లోని నిబంధనల మేరకు మరియు ఇదే అంశముపై ఈ కార్పొరేషన్ వారిచే గౌరవ ఉన్నత న్యాయస్థానము నందు దాఖలు చేయబడిన వివిధ అఫిడవిట్‌ల రీత్యా సదరు అంశముపై ఈ కార్పొరేషన్ వారిచే ఎటువంటి చర్యలు తీసుకొనుటకు నగరపాలక సంస్థ వారికి అధికారము లేదని, ప్రత్యామ్నాయముగా ఈ అంశమును CRDA వారికి బదలాయించవలయునని తెలిపియున్నారు.

కావున సదరు పై అంశముపై ప్రభుత్వ ఉత్తర్వులు G.O.M.S. No.72, dt.20-2-2002 నిబంధనల ప్రకారము మరియు ఇదే అంశముపై గౌరవ ఉన్నత న్యాయస్థానం వారి ఉత్తర్వుల మేరకు మరియు Standing Counsel, Hyderabad వారి అభిప్రాయము మేరకు ఈ అంశమును తదుపరి చర్యల నిమిత్తము CRDA వారికి పంపు విషయముపై తగు నిర్ణయము కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(ఆర్.సి.జి2-153396/2014)

8/9 - విజయవాడ నగరంలోని సినిమా థియేటర్స్‌లలో స్లైడ్స్ ద్వారా వేయు ప్రకటనలకు విజయవాడ నగరపాలక సంస్థ చట్టము సెక్షన్ 7 ప్రకారం మరియు విజయవాడ నగరపాలక సంస్థకు వర్తింపచేయబడిన హైదరాబార్ నగరపాలక సంస్థ చట్టము 1955లోని సెక్షన్ 198/2ను అనుసరించి ఈ క్రింద తెలిపిన విధంగా ప్రకటనల పన్ను కౌన్సిల్ ఆమోదం మరియు గజెట్ నోటిఫికేషన్ ది.10.2.2003 ప్రకారం 20% పెంపుదలపై ది.1.4.2002 నుండి వసూలు చేయబడుచున్నది.

| | | రూ. సంవత్సరమునకు |
|---|---|---|
| 1. ఎ.క్లాస్ రోడ్లలో వున్న థియేటర్స్ | .. | 15,994/- |
| 2. బి.క్లాస్ రోడ్లలో వున్న థియేటర్స్ | .. | 10,211/- |
| 3. సి.క్లాస్ రోడ్లలో వున్న థియేటర్స్ | .. | 8,078/- |

**ఎ.క్లాస్ గ్రూపునకు విభజించిన రోడ్లు**

1 ఎన్.హెచ్.5వ రోడ్డు
2 ఎన్.హెచ్.9వ రోడ్డు
3 మహాత్మాగాంధీ రోడ్డు (బందరు రోడ్డు
4 కారల్ మార్క్సు రోడ్డు (ఏలూరు రోడ్డు)
5 పొట్టి శ్రీరాములు రోడ్డు (కెనాల్ రోడ్డు)
6 బి.ఆర్.టి.యస్ రోడ్డు (2013 సంవత్సరములో చేర్చినది)

**బి.క్లాస్ గ్రూపునకు విభజించిన రోడ్లు**

| | | | |
|---|---|---|---|
| 1 | ఆటోనగర్ 100 అడుగుల రోడ్డు | 15 | కాంగ్రెస్ ఆఫీసు రోడ్డు |
| 2 | పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డు | 16 | జె.డి.హాస్పటల్ రోడ్డు |
| 3 | ఐ.టి.ఐ రోడ్డు | 17 | ఆలీబేగ్ రోడ్డు |
| 4 | టిక్కిలి రోడ్డు | 18 | సాంబమూర్తి రోడ్డు |
| 5 | ఎ.ఎస్.రామారావు రోడ్డు (మధుకళా మండపము రోడ్డు) | 19 | ఆంధ్ర రత్న రోడ్డు |
| 6 | క్రీస్తురాజపురం మెయిన్ రోడ్డు | 20 | సి.కె.రెడ్డి రోడ్డు |
| 7 | విశాలాంధ్ర రోడ్డు | 21 | బి.ఆర్.పి.రోడ్డు |
| 8 | ప్రకాశం రోడ్డు | 22 | నెహ్రూ రోడ్డు |
| 9 | గోపాలరెడ్డి రోడ్డు | 23 | కె.టి.రోడ్డు |
| 10 | రామచంద్రరావు రోడ్డు (నక్కల రోడ్డు) | 24 | విద్యాధరపురం మెయిన్ రోడ్డు |
| 11 | డోర్నకల్ రోడ్డు | 25 | ఆర్.టి.సి.వర్కుషాపు రోడ్డు |
| 12 | బీసెంటు రోడ్డు | 26 | కాంబ్రే రోడ్డు |
| 13 | మ్యూజియం రోడ్డు | 27 | గణపతిరావు రోడ్డు |
| 14 | రాజగోపాలచారి రోడ్డు | | |

**సి.క్లాస్ గ్రూపునకు విభజించిన రోడ్లు:**

పై నుదహరించిన ఎ-క్లాస్ మరియు బి-క్లాస్ రోడ్లు మినహా మిగిలిన రోడ్లను సి-క్లాస్ రోడ్ల క్రింద పరిగణించబడును.

సినిమా థియేటర్స్ నుండి విజయవాడ నగరపాలక సంస్థ వారిచే ప్రకటనల పన్ను వసూలు చేయబడుచున్నది. ప్రస్తుతం పైన తెలిపిన రేట్లు 1.4.2002 నుండి వసూలు చేయబడుచున్నవి.

విజయవాడ నగరపాలక సంస్థలో సినిమా థియేటర్స్‌లోని ప్రకటనలపై పన్నును 1.4.2002 తరువాత అనగా 13 సంవత్సరములుగా ఎటువంటి పెంపుదల లేదు. పైన తెలిపిన రేట్లు ప్రకారం మొత్తం 40 సినిమా థియేటర్స్ నుండి సంవత్సరమునకు డిమాండ్ రూ.6,82,000/-. 2002 సంవత్సరము తరువాత యిటీవల ఐనాక్స్ థియేటర్స్ కూడా వచ్చినవి. ఐనాక్స్ థియేటర్స్ వారి నుండి స్క్రీన్‌కి "ఎ" క్లాస్ రేటు ప్రకారం ప్రస్తుతం వసూలు చేయబడుచున్నది.

కావున విజయవాడ నగరపాలక సంస్థలో సినిమా థియేటర్స్‌పై ప్రకటనల పన్ను పెంపుదలకు ప్రతిపాదన సమర్పించుటకు ముందుగా హైదరాబాద్, విశాఖపట్టణం, గుంటూరు, రాజమండ్రి నగరపాలక సంస్థలలో సినిమా థియేటర్స్, ఐనాక్స్‌లపై ప్రకటనల పన్ను ఏ విధంగా వసూలు చేస్తున్నది వారికి లేఖలు వ్రాయగా గ్రేటర్ విశాఖపట్టణం నగరపాలక సంస్థ వారు ఈ క్రింది విధంగా సినిమా థియేటర్స్‌పై ప్రకటనల పన్ను వసూలు చేస్తున్నట్లు తెలిపియున్నారు.

| | |
|---|---|
| 1. "ఎ" క్లాసు థియేటర్స్ | రూ. 26,400/- సంవత్సరమునకు |
| 2. "బి" క్లాసు థియేటర్స్ | రూ. 22,000/- సంవత్సరమునకు |
| 3. "సి" క్లాసు థియేటర్స్ | రూ. 16,500/- సంవత్సరమునకు |

"ఐనాక్స్" థియేటర్స్‌ని కూడా "ఎ" క్లాస్ థియేటర్స్ కేటగిరీ క్రింద చేర్చబడినట్లు తెలిపియున్నారు.

గ్రేటర్ హైదరాబాద్ నగరపాలక సంస్థ వారు ది.11-3-2014 గల లేఖలో సినిమా ధియేటర్స్ / ఐనాక్స్ లలో ప్రకటనలకు ఒక స్లైడ్‌కి రూ.125/- చొప్పున నెలకు వసూలు చేస్తున్నట్లు తెలిపియున్నారు.

గ్రేటర్ విశాఖపట్టణం నగరపాలక సంస్థ, విజయవాడ నగరపాలక సంస్థల రేట్ల వ్యత్యాసం ఈ క్రింది విధంగా తెలియజేయడమైనది.

| క్లాస్ | విజయవాడ నగరపాలక సంస్థ సంవత్సరమునకు రూ. | గ్రేటర్ విశాఖపట్టణం నగరపాలక సంస్థ సం.నకు రూ. |
|---|---|---|
| "ఎ" క్లాస్ | 15,994/- | 26,400/- |
| "బి" క్లాస్ | 10,211/- | 22,000/- |
| "సి" క్లాస్ | 8,078/- | 16,500/- |

పైన తెలిసిన విధంగా విజయవాడ నగరంలోని సినిమా ధియేటర్స్‌లలోని ప్రకటనల పన్ను 2002 సం.ము నుండి పెంపుదల లేనందున సదరు రేట్లు విశాఖపట్టణం నగరపాలక సంస్థ రేట్లకన్నా చాలా తక్కువగా వున్నందున విశాఖపట్నం నగరపాలక సంస్థ రేట్ల ప్రకారం ది.1-4-2015 నుండి వసూలు చేయుటకు ఐనాక్స్ ధియేటర్స్‌లో ఒక్కొక్క స్క్రీన్‌కి "A" క్లాసు రేటు ప్రకారం ప్రకటనల పన్ను వసూలు చేయుట లేక విశాఖపట్టణం నగరపాలక సంస్థ రేట్లకు ఎక్కువ, తక్కువ చేయుటపై నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచబడిన ఆఫీసు నోటు చదవడమైనది.
(Rc.G1-26739/98)

9/10- ప్రభుత్వం వారు (M.A & U.D.Dept.) తమ మెమో నెం.13695/M2/14 ది.26-9-14 లో ఉపాధ్యక్షులు విజయవాడ, గుంటూరు, తెనాలి మంగళగిరి అర్బన్ డెవలెప్‌మెంట్ అధారిటీ వారు తమ లేఖలో విజయవాడ నగరపాలక సంస్థ వారు ది.1-4-1997 నుండి డెవలెప్‌మెంట్ చార్జీలు ఉడా ఖాతాకు జమ చేయుటలేదని సదరు ఉడా చార్జీల బకాయిలు 2011 సంవత్సరమునకు రూ.40.00 కోట్ల వరకు వున్నట్లు సదరు బకాయిలు ప్రస్తుతం సుమారు రూ. 50.00 కోట్ల వరకు వున్నట్లు సదరు బకాయిలు ఉడా ఖాతాకు జమ చేయవలసినదిగా అనేక సార్లు కోరియున్నట్లు ప్రభుత్వమువారు కూడా అనేక సార్లు సదరు బకాయిలు జమ చేయవలసినదిగా విజయవాడ నగరపాలక సంస్థకు ఆదేశించినప్పటికి జమ చేయలేదని దీన్నిపై విజయవాడ నగరపాలక సంస్థ వారికి తగిన ఆదేశములు ఇవ్వవలసినదిగా ప్రభుత్వం వారిని కోరియున్నట్లు దీన్నిపై ప్రభుత్వంవారు ఉడా వారు కోరిన విధంగా ఉడా వారికి చెల్లించవలసిన బకాయిలు చెల్లించవలసినదిగా కమీషనరు, విజయవాడ నగరపాలక సంస్థ వారిని ఆదేశించియున్నారు.

ఇందుపై తెలియజేయునది ఈ అంశము అనేక సంవత్సరములుగా పెండింగులో వున్నది. గతంలో మాజీ మేయరుగారు శ్రీ టి.వెంకటేశ్వరరావు గారు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో భవన నిర్మాణాలు ద్వారా డెవలప్‌మెంట్ చార్జీల క్రింద కోట్ల రూపాయలు ఉడావారికి జమ చేయుచున్నప్పటికి ఉడావారు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై నివేదిక కోరుట మరియు ఉడా వారిచే ఎటువంటి మేజర్ మరియు ప్రజా ప్రయోజకరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టియుండనందున ది.1-4-1997 నుండి డెవలప్‌మెంట్ చార్జీలలో ఉడా ఖాతాకు జమచేయుటను నిలుపుదల చేయడమైనది. దీన్నిపై ఉడా అధికారులు, విజయవాడ నగరపాలక సంస్థ వారి మద్య అనేక సమావేశములు జరిగియున్నప్పటికి ఎటువంటి తుది నిర్ణయం అప్పటి నుండి జరిగి యుండలేదు.

ప్రస్తుతం విజయవాడ నగరపాలక సంస్థ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఉడా (ప్రస్తుతం C.R.D.A) వారికి బకాయిలు క్రింద సుమారు రూ.50.00 కోట్లు చెల్లించగలిగే పరిస్థితి లేనందున ప్రభుత్వం వారి ఆదేశములపై ఒక నిర్ణయం తీసుకొనుటకు గాను కౌన్సిల్ వారి ముందుంచబడిన ఆఫీసు నోటు చదవడమైనది.
(ఆర్.సి.జి2.40774/07)

10/11- శ్రీమతి జి.విజయ శాంతి, యస్.ఎ. గారు బచ్చురామం మున్సిపల్ కార్పోరేషన్ ఉన్నత పాఠశాల, కాకినాడ నుండి వారి భర్త విజయవాడలో Irrigation Department లో పనిచేయుచున్నందు వలన స్పౌస్ కేస్ పై విజయవాడ నగరపాలక సంస్థకు వచ్చుటకుగాను No Objection Certificate కోరియున్నారు.

సదరు విషయమై ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థలో రెండు యస్.ఎ(E) పోస్టులు ఖాళీగా ఉన్నదని మరియు సదరు రెండు పోస్టులలో ఒకటి రోస్టరు పాయింటు 6 నందు ఒకటి ఓపెన్ కేటగిరికి సంబంధించినది, రెండవది "PH-VH" వారికి కేటాయించబడియున్నది.

G.O.Ms.No.932 ది.19.08.2006లోని ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము స్పౌస్ కేస్ పై బదిలిని అంగీకరించవచ్చును.

కాకినాడ నగరపాలక సంస్థ వారు సదరు బదలీపై అభ్యంతరము లేనట్లుగా RC.No.6829/2014/C3, తేది.20-01-2015 ద్వారా నిరభ్యంతర సర్టిఫికెట్టు జారీ చేసియున్నారు.

కనుక సదరు విషయమై అర్జీదారునకు విజయవాడ నగరపాలక సంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికెట్టు జారీచేయు విషయముపై నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc. K2-152882/14)

11/12- మచిలీపట్నం పురపాలక సంఘం నందు స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేయుచున్న శ్రీమతి జె. మునిలక్ష్మి వారి భర్త గుంటూరులో నివసించుచున్నారనియు మరియు వారి తల్లి గారికి అనారోగ్యము కారణంగా గుంటూరులోనే వైద్యం పొందుచున్నందువలన G.O.Ms.No.932 ది.19.08.2006 లోని ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము స్పౌస్ కేస్ పై వారి సర్వీసు విజయవాడ నగరపాలక సంస్థకు బదిలి అగుటకు సంబంధించి No Objection Certificate కోరియున్నారు. కావున సదరు విషయమై అర్జీదారునకు విజయవాడ నగరపాలక సంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికెట్టు జారీచేయు విషయముపై నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.K2-148885/14)

12/13- శ్రీమతి కె. శ్రీలక్ష్మి, పి.ఇ.టి., గారు ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ వారి స్కూల్ నందు నూజివీడు, కృష్ణా జిల్లాలో పనిచేయుచూ వారి భర్త అగిరిపల్లి గ్రామపంచాయితి సెక్రటరీగా పనిచేయుచున్నందు వలన మరియు వారి పిల్లలు విజయవాడ నందు చదువుకొను చున్నందున వారు విజయవాడలో పనిచేయుటకు అనుమతి నివ్వవలసినదిగా ప్రభుత్వ వారికి పెట్టుకొనిన అర్జీలపై ప్రభుత్వం వారు జారీచేసిన ఉత్తర్వుల ననుసరించి విజయవాడ నగరపాలక సంస్థ స్కూల్స్‌లో ది.22-3-2010 నుండి 21-06-2014 వరకు 4 సంవత్సరములు డెప్యూటేషన్ పై పనిచేసి, వారి డెప్యూటేషన్ కాలము ముగిసిన తరువాత తిరిగి నూజివీడులోని వారి డిపార్టుమెంట్‌కు సంబంధించిన స్కూల్‌లో తిరిగి చేరి పనిచేయుచుండగా గౌ. శ్రీ గద్దె రామమోహన్ గారు విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వం వారిని శ్రీ కె.శ్రీలక్ష్మి గారి సర్వీసును విజయవాడ నగరపాలక సంస్థ సర్వీసు నందు spouse case పై విలీనం చేసుకొనుటకు ప్రభుత్వం వారిని కోరగా అందుపై ప్రభుత్వం వారు విజయవాడ నగరపాలక సంస్థ వారి రిమార్కులు కోరియున్నారు.

కావున ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ వారి సర్వీసుకు చెందిన శ్రీమతి కె. శ్రీలక్ష్మి, పి.ఇ.టి. వారి సర్వీసును విజయవాడ నగరపాలక సంస్థ సర్వీసు నందు spouse case గా పరిగణించి విలీనము చేసుకొను విషయమై నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందించిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc. K2-133909/10)

13/14- శ్రీ గుండారపు హరిబాబు TDP ఫ్లోర్ లీడర్ మరియు 26వ డివిజన్ కార్పొరేటర్ గారు తమ ప్రతిపాదనలో 29వ, 33వ డివిజన్స్ లలోని సితార జంక్షన్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్.టి.రామారావుగారి విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు అనుమతించవలసినదిగా కోరివున్నారు. ఇందుపై కౌన్సిల్ వారు తమ తీర్మానం నెం.345, ది.13-11-14 న ప్రతిపాదన ఆమోదించడమైనదని తీర్మానించియున్నారు.

ఇందుపై సదరు స్థలమును పరిశీలించగా సితార జంక్షన్ రోడ్డు పబ్లిక్ రోడ్ల జంక్షన్ కలిగియున్నకారణముగా సదరు G.O.M.S. No.18, TRANSPORT, ROADS & BUILDINGS (ROADS-1) DEPARTMENT, Dt.18-2-2013, ప్రకారము పబ్లిక్ రోడ్స్, పేవ్‌మెంట్స్, సైడ్‌వేస్ మరియు పబ్లిక్ ప్రదేశముల నందు అనుమతి మంజూరు చేయరాదని పేర్కొనియున్నది.

కావున సదరు విషయము కౌన్సిల్ వారి ముంచుంచుచూ వుంచిన ఆఫీసు నోటు చదవడమైనది.
(ఆర్.సి.జి1-160645/14)

14/15- శ్రీ బుల్లా విజయకుమార్, 50వ డివిజన్ కార్పోరేటర్ గారు వారి ప్రతిపాదనలో విజయవాడ నగరము నందలి (50వ డివిజను) ఎఫ్.సి.ఐ. గోడౌన్ రోడ్డులో చెక్క పెట్టలు తయారు చేయుచూ కొంత మంది నిరుపేద చేతి వృత్తుల వారు జీవిస్తున్నారని వారు నిత్యము పోలీస్ డిపార్టుమెంట్ వారిచే యిబ్బందులు ఎదుర్కొనుచున్నారని దీనివలన వారి జీవనోపాధికి ఆటంకము కలుగుచున్నదని కావున కేదారేశ్వరపేట రైతు బజారు ప్రక్కన ఖాళీ స్థలములో వారి వృత్తిని నిర్వహించుకొనుటకు అవకాశము కల్పించుచూ వారికి అనుమతి యివ్వవలసినదిగా కోరుచూ ది.13-11-2014న జరిగిన కౌన్సిల్ సమావేశములో ప్రతిపాదించగా, సదరు కౌన్సిల్ వారు తీర్మానము నెం.354 ద్వారా ఆఫీసు రిమార్కులను కోరియున్నారు.

ఇందుపై కౌన్సిల్ వారి ముందు ఉంచునది ఏమనగా గ్రౌండుపై తనిఖీ చేయగా, కేదారేశ్వరపేట రైతు బజారు ప్రక్కన గల ఖాళీ స్థలము ఇరిగేషన్ డిపార్టుమెంట్ వారికి సంబంధించినదని మరియు ఆ డిపార్టుమెంట్ వారి ఆమోదము పొందవలసియున్నదని తెలుపుచూ కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(ఆర్.సి.జి4-104960/2015).

15/16- కౌన్సిలు వారి తీర్మానం నెం.462, తేది:14-11-2014ను చదవడమైనది.

శ్రీమతి గాదె ఆదిలక్ష్మి 37వ డివిజన్ కార్పోరేటర్ గారు తమ ప్రతిపాదనయందు విజయవాడ నగరపాలక సంస్థ యందు పనిచేయుచున్న శ్రీ కె.త్రినాధరావు మరియు శ్రీ వి.కృష్ణ, ఫుల్‌టైం కంటింజెంట్ వర్కర్లకు కూడా మినిమమ్ వేతనం చెల్లించవలసినదిగా కోరియున్నారు. అందుపై కౌన్సిలు వారి తీర్మానం నెం.462, తేది:14-11-2014 నందు ఆఫీసు రిమార్కులు కోరడమైనది.

అందుపై తెలియజేయునది ఏమనగా విజయవాడ నగరపాలక సంస్థలో పనిచేయుచున్న ఫుల్‌టైం కంటింజెంట్ వర్కర్లకు మినిమమ్ వేతనం చెల్లించవలసినదిగా కోరగా ప్రభుత్వం వారు పరిశీలించి శ్రీ కె.త్రినాధరావు మరియు శ్రీ వి.కృష్ణలకు తప్ప మిగిలిన వారికి మినిమమ్ వేతనం పొందుటకు ఉత్తర్వులు జి.ఓ.ఆర్.టి. నెం.1341, తేది:30-08-2013న జారీ చేసియున్నారు. సదరు ఉత్తర్వుల ప్రకారం వేతనములు చెల్లించుట జరుగుచున్నది. విజయవాడ నగరపాలక సంస్థ వారికి, ప్రభుత్వం వారి ఉత్తర్వులు అమలు చేయడం తప్ప స్వయంగా నిర్ణయం తీసుకునే అధికారం లేదు. అయిననూ వారి సర్వీసులు కూడా పరిగణలోనికి తీసుకొని శ్రీ కె.త్రినాధరావు, శ్రీ వి.కృష్ణ మరియు మిగిలిన 41 మంది ఫుల్ టైం కంటింజెంట్ వర్కర్లకు కూడా మినిమమ్ వేతనం చెల్లింపుపై తగిన ఉత్తర్వులు జారీ చేయవలసినదిగా ది:06-03-2015న ప్రభుత్వం వారికి ఒక లేఖను వ్రాయడమైనది. నేటి వరకు ఎటువంటి సమాధానం వచ్చియుండలేదు. ప్రభుత్వం వారి నుండి తగు ఉత్తర్వులు వచ్చిన పిదప పరిశీలించి తదుపరి చర్యలు తీసుకొనబడునని కౌన్సిలు వారికి తెలియజేయడమైనది.
(ఆర్సి.సి6-161918/2014)

16/17- విజయవాడ నగరపాలక సంస్థ 14వ డివిజన్‌లో విజయవాడ నగరం మొత్తం యు.జి.డి పూర్తి అయినందు వలన అదనముగా ఒక్కొక్క సర్కిల్‌కి రెండు ఎయిర్‌టెక్ మిషన్లు కొనుగోలు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.9, తేది 06.08.14 నందు ఆఫీసు రిమార్కులతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

వర్కు డివిజను-3 నందు మూడు పెద్ద ఎయిర్‌టెక్ మిషన్లు మరియు ఒక చిన్న ఎయిర్‌టెక్ మిషను కలవు. కాని ఈ సర్కిల్ నందు చిన్న చిన్న రోడ్లు ఎక్కువగా ఉన్నందున ఇంకొక రెండు ఎయిర్‌టెక్ మిషన్లు అవసరము దానికి అయ్యే ఖర్చు ఒకటి పెద్దది 9000 లీటర్ల కెపాసిటి రూ.28,37,000 చిన్నది 6000 లీటర్ల కెపాసిటి రూ.20,22,000 ఖర్చు అగును. కావున తగు సమాచార నిమిత్తము కౌన్సిలు వారి ముందు ఉంచడమైనది. (OR C.R.No.9, dt.6-8-14)

17/18- విజయవాడ నగరపాలక సంస్థ 46వ డివిజన్ ముత్యాలంపాడు కాల్వగట్టు కర్మల భవనం ప్రక్కన కొద్ది స్థలం లో వర్మి కంపోస్టు కేంద్రం నడుపటమైనది. గత 5 సంవత్సరాలుగాను ఇప్పుడు ఆ స్థలం నిరూపయోగంగా యున్నది. దానిలో ప్రజలందరికి ఉపయోగపడే విధముగా "మినరల్ వాటర్ ప్లాంట్" ను నిర్మించవలసినదిగా ప్రదిపాదించడమైనది. ఈ మినరల్ వాటర్ ప్లాంట్ కు అయ్యే ఖర్చును దాతల సహకారాలతో పూర్తి భాద్యత తీసుకొని నిర్మించగలవాడను అందువలన ఇక్కడ మినరల్ వాటర్ ప్లాంట్‌ను నిర్మించుటకు అనుమతి ఇవ్వవలసినదిగా ప్రతిపాదించడమైనది.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.78, తేది 07.08.14 నందు తీర్మానంచియున్నారు.

స్థానిక 46వ డివిజన్ నందు ముత్యాలంపాడు కాల్వగట్టు కర్మల భవనం ప్రక్కన కొద్ది స్థలం లో వర్మి కంపోస్టు కేంద్రం పని చేయక నిరుపయోగముగా ఉన్నది. కావున అచ్చట వాటర్ ప్లాంట్ పెట్టుటకు అమోద యోగ్యముగానే ఉంటుంది కావున కౌన్సిల్ పర్మిషన్ కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది. (OR C.R.No.78, dt.7-8-14)

18/19- విజయవాడ నగరపాలక సంస్థ 12వ డివిజన్‌లో పటమటలో యు.జి.డి సమస్యను పరిష్కరించుటకు ఎయిర్‌టెక్ మిషన్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.220, తేది 06.08.14 నందు ఆఫీసు రిమార్కులతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

వర్కు డివిజను-3 నందు మూడు పెద్ద ఎయిర్‌టెక్‌లు మిషన్లు మరియు ఒక చిన్న ఎయిర్‌టెక్ మిషను కలవు. కాని ఈ సర్కిల్ నందు చిన్న చిన్న రోడ్లు ఎక్కువగా ఉన్నందున ఇంకొక రెండు ఎయిర్‌టెక్ మిషన్లు అవసరము దానికి అయ్యే ఖర్చు ఒకటి పెద్దది 9000 లీటర్ల కెపాసిటి రూ.28,37,000 చిన్నది 6000 లీటర్ల కెపాసిటి రూ.20,22,000 ఖర్చు అగును. కావున తగు సమాచార నిమిత్తము కౌన్సిలు వారి ముందు ఉంచడమైనది. (OR C.R.No.220, dt.6-8-14)

19/20- విజయవాడ నగరపాలక సంస్థ 45వ డివిజన్ కార్పోరేటర్ మధురానగర్ మెయిన్ రోడ్డులో ఉన్న గద్దే వెంకట్రామయ్య పార్కు ఉన్నటువంటి కళ్యాణమండపాన్ని సత్వరమే నిర్మాణము చేయాలని ప్రతిపాదించియున్నారు.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.174, తేది 07.08.14 నందు సదరు పనికి అంచనాలు రూపొంది తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించియున్నారు. కార్పోరేటర్ గారు ప్రతిపాదించిన గద్దే వెంకట్రామయ్య పార్కు నందు కళ్యాణ మండప నిర్మాణము పై కోర్టువారు పార్కులలో ఎటువంటి శాశ్వత కట్టడాలను చేపట్టరాదని ఆదేశములు ఇచ్చియున్నారు. కావున సదరు కళ్యాణ మండపము నిర్మాణము పూర్తి చేయుటకు అవకాశము లేదు. సదరు విషయము కౌన్సిల్ పరిశీలన కొరకు, కౌన్సిల్ వారి ముందుంచడమైనది. (OR C.R.No.174, dt.7-8-14)

20/21- విజయవాడ నగరపాలక సంస్థ 18వ డివిజన్ నందు డ్రైనేజి పంపింగ్ స్టేషన్ పూర్తిగా రిపేరులో వున్నది. కావున, స్థానిక అండర్ గ్రౌండ్ లైనులు నిండి పొర్లి పారుతున్నాయి. కావున, మోటార్లు ఏర్పాటు చేయవలసినదిగాను, ఎయిర్‌టెక్ మిషన్ చిన్నది ఇచ్చుట వలన స్థానిక చిన్న చిన్న డ్రైనేజి లైన్లు క్లియర్ చేయుటకు అనువుగా వుండును. కావున స్థానిక ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ఏర్పాటు

చేయవలసినదిగా ప్రతిపాదన చేయడం జరిగింది. అందువలన ఈ సమస్య పరిష్కార నిమిత్తం తక్షణమే తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.113, తేది 07.08.14 నందు ఆఫీసు రిమార్కులతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

18వ డివిజన్ నందు గిరిపురంలో వున్న డ్రైనేజి పంపింగ్ స్టేషన్ నందు మోటార్లు నిమిత్తం రూ.18,00,000/- లక్షలను గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారు ఉత్తర్వుల నెం.6267/2010/ ఆర్.జె.వై./హెచ్.3, తేది: 29-09-2014 ద్వారా యాన్యువల్ డెవలప్‌మెంట్ ప్లాన్ మంజూరు చేసియున్నారు అని తెలియజేయుచూ మరియు 18వ డివిజన్‌లో చిన్న చిన్న సందులలో వున్న డ్రైనేజి లైను బ్లాకులు క్లియర్ చేయుటకు 6000 లీటర్ల కెపాసిటి గల ఎయిర్‌టెక్‌ను కొనుగోలు చేయుటకు రూ.24,00,000/-లు ఖర్చు అగును. కావున కౌన్సిల్ వారి నిర్ణయము కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(OR C.R.No.113, dt.7-8-14)

21/22- విజయవాడ నగరపాలక సంస్థ 21వ డివిజన్ నందు వర్షా కాలం అండర్ గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థ పురాతన పైపు లైన్ల వలన మరియు సైడ్ డ్రైన్‌లు సక్రమముగా లేకపోవుట వలన, ఉన్న సైడ్ డ్రైన్‌లు కూడా మూసివేయడం వలన, వర్షపు నీరు రోడ్లపై నిల్వ వుండి, వాహన చోదకులు మరియు పాదచారులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. అందువలన అక్కడ నివాసముంటున్న ప్రజలు అనేక వ్యాధుల బారిన పడుతున్నారు. కావున అండర్ గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థను పరిశీలించి పునర్వవస్థీకరణ చేసి క్రొత్త పైపు లైన్లతో ఈ సమస్యను పరిష్కరించాలని ప్రతిపాదించడమైనది.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.259, తేది 07.08.14 నందు ఆఫీసు రిమార్కులతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

21వ డివిజన్ నందు అండర్ గ్రౌండ్ డ్రైనేజి సమస్య వచ్చినపుడు వెంటనే సిబ్బందిని పంపి ఎయిర్‌టెక్ మిషన్‌ద్వారా మరియు మాన్యువల్‌గా పనిచేసి సమస్యను పరిష్కారము చేయుట జరుగుచున్నది. 21వ డివిజన్‌లో చిలుకు దుర్గయ్య వీధి, ప్రకాశం రోడ్డులో భవానీ వీధి దగ్గర, వెంకటేశ్వర రావు వీధిలోని లైన్లు 20 సంవత్సరాల క్రితం వేయుట జరిగినది. కావున ఆ లైన్లు మార్చవలసియున్నది. దానికి అగు ఖర్చు రూ.30,00,000/-లు మరియు 21వ డివిజన్‌లో వున్న చిన్న చిన్న సందులలో వున్న డ్రైనేజి లైన్లు బ్లాకులు క్లియర్ చేయుటకు 6000 లీటర్ల సామర్థ్యము వున్న ఎయిర్‌టెక్ మిషన్ చిన్నది కొనుగోలు చేయుటకుగాను రూ.24,00,000/-లు ఖర్చు అగును. కావున కౌన్సిల్ వారి నిర్ణయము కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(OR C.R.No.259, dt.7-8-14)

22/23- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారు జి.వో.యం.యస్. నెం.33, ఫైనాన్సు (హెచ్.ఆర్.యం.-IV - యఫ్.ఆర్) డిపార్టుమెంటు, తేది.31-03-2015 నందు, సమైక్యాంధ్ర ఉద్యమ కాలములో ది.13-08-2013 నుండి ది.17-10-2013 వరకు (66 రోజులు) మరియు ది.06-02-2014 నుండి ది.20-02-2014 వరకు (15రోజులు) ఉద్యోగులు సమ్మెలో పాల్గొనిన కాలమును గతములో ఆర్జితపు సెలవుగా పరిగణిస్తూ సమ్మె కాలమును క్రమబద్ధీకరించుటకు జి.ఓ.యం.యస్. నెం.33, ఫైనాన్స్ (యఫ్.ఆర్.1) డిపార్టుమెంటు ది.04-02-2014నందు జారీచేసిన ఉత్తర్వులను మార్పుచేస్తూ సదరు సమ్మె కాలమును స్పెషల్ క్యాజువల్ లీవుగా పరిగణించుటయేగాక గతములో ఆర్జితపు సెలవుగా పరిగణించిన రోజులకు సమానముగా ఉద్యోగుల ఆర్జితపు సెలవు ఖాతానందు అన్ని రోజులను మరలా జమచేయవలసినదిగా ఉత్తర్వులు జారీచేసినారు. (జి.ఓ.నకలును జతచేయడమైనది).

విజయవాడ నగరపాలక సంస్థ నందు ఉద్యోగులు ది.13-08-2013 నుండి ది.17-10-2013 వరకు (66రోజులు) మొదటి విడత సమ్మెకాలములో మాత్రమే సమ్మెలో పాల్గొనినారు మరియు సదరు కాలమును గతములో ప్రభుత్వము వారు ఆర్జితపు సెలవుగా పరిగణిస్తూ సమ్మె కాలమును క్రమబద్ధీకరించుటకు జి.ఓ.యం.యస్. నెం.33, ఫైనాన్స్ (యఫ్.ఆర్.1) డిపార్టుమెంటు ది.04-02-2014నందు జారీచేసిన ఉత్తర్వుల ప్రకారము సమ్మె కాలమును ఆర్జితపు సెలవుగా పరిగణిస్తూ సదరు కాలమునకు సెలవు జీతము చెల్లించుట జరిగినది. ప్రస్తుతము సమ్మె కాలమును స్పెషల్

క్యాజువల్ లీవుగా పరిగణించిన కారణముగా ఉద్యోగుల ఆర్జితపు సెలవు ఖాతాలో వారు సమ్మెచేసిన రోజులకు సమానముగా ఆర్జితపు సెలవులను మాత్రమే జమచేయవలసియున్నది.

కావున, జి.వో.యం.యస్.నెం.33, ఫైనాన్సు (హెచ్.ఆర్.యం.-IV-యఫ్.ఆర్) డిపార్టుమెంటు, తేది.31-03-2015ను రికార్డు చేయు నిమిత్తము విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిలు వారి ముందుంచడమైనది.

(Rc.C1-117036/2015)

**<u>శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-</u>**

23/24- విజయవాడ నగరంలో పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ నుండి రామలింగేశ్వర నగర్ స్క్రూ బ్రిడ్జి వరకు ప్రతి రోజు ట్రాఫిక్ సమస్యలు వలన, రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుచున్నది. కృష్ణలంక ప్రాంత ప్రజల జీవన ప్రధానమైన అవసరాలకు నగరంలోనికి వెళ్ళి రావల్సి వుంటుంది. దీనివలన ప్రజలు తీవ్ర భయాందోనలకు గురిఅవుచున్నరు. ఈ ప్రాంతాలలో ప్రమాదాల నివారణకు నిపుణుల కమిటీ పరిశీలించి ఫైర్ స్టేషన్ జంక్షన్ వద్ద మరియు ఆమెరికన్ హాస్పటల్ జంక్షన్ వద్ద 2 ప్రాంతాలలో 2 సబ్-వేల నిర్మాణాలు చేపట్టాలని సూచించారు.

కావున పై తెల్పిన 2 ప్రాంతాలలో 2 సబ్-వేల నిర్మాణాలు త్వరగా చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

24/25- విజయవాడ నగరం కనకదుర్గమ్మ వారధి పై ఓవరు / బ్రిడ్జి క్రింద ఉడా పార్కు ప్రక్కన వున్న సర్వీసు రోడ్డు ద్వారా సుమారు 50 వేల మంది ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. వర్షా కాలంలో వర్షాల వలన ఈ సర్వీస్ రోడ్డు చెడిపోయి తీవ్ర ఇబ్బందులకు ఆయా ప్రజలు గురిఅవుచున్నారు.

కావున, కనకదుర్గమ్మ వారధి పై ఓవర్ బ్రిడ్జి దగ్గరలో ఉడా పార్కు ప్రక్కన ఉన్న సర్వీస్ రోడ్డును వెంటనే మెరకచేసి తారు రోడ్డుగా నిర్మాణం చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-</u>**

25/26- పేదరికంపై గెలుపులో భాగంగా పేదవారిని ఆదుకోవడం మొదటి ప్రాధాన్యతా అంశముగా ఉన్నందున U.C.D. కార్యక్రమాల అమలుపై 15 రోజులకు ఒకసారి అందరి కార్పోరేటర్లతో సమావేశము ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ యం.డి.ఫాతుల్లా, కో-ఆప్షన్ మెంబర్ గారి ప్రతిపాదన:-</u>**

26/27- విజయవాడ 40వ డివిజన్ పరిధిలోని మౌలానా అబుల్‌కలాం అజాద్ చౌక్ నందు (రైల్వే స్టేషన్ వెస్ట్ బుకింగ్ సెంటర్) ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు "మౌలానా అబుల్ కలామ్ అజాద్" గారి జ్ఞాపకార్థము ఒక స్థూపమును ఉలెమా-ఓ-అయిమ్మా వెల్ఫేర్ అసోసియేషన్ వారు తమ సొంత నిధులతో ఏర్పాటు చేయుటకు ముందుకు వచ్చినారు. కనుక స్థూపము ఏర్పాటు చేయుటకు అనుమతి ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ ముప్పా వెంకటేశ్వర రావు, 42వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-</u>**

27/28- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వున్న ఖాళీ స్థలముల పన్ను చాలా ఎక్కువగా ఉన్నదని ఆ పన్నును కట్టుట ప్రజలకు భారంగా ఉన్నది. కావున, ఖాళీ స్థలముల పన్ను కూడా " జోనల్ పన్ను" మాదిరిగా గజమునకు ఒక రేటు ప్రకారం వేయవలసినదిగా గాని, లేదా ఆ స్థలములో G+1, G+2 బిల్డింగ్ కట్టుకొనిన యెడల వచ్చే ప్లింత్ ఏరియాకు సమానంగా

బిల్డింగ్ టాక్స్ వేసిన యెడల ఎంత అవుతుందో అంతలో 1/2 శాతము గాని వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, కో-ఆప్షన్ మెంబర్ గారి ప్రతిపాదన:-</u>**

28/29- విజయవాడ నగరపాలక సంస్థ కార్యాలయములలో టెలీఫోన్ బిల్స్‌ని తగ్గించి నగరపాలక సంస్థ ఖర్చులను తగ్గించు దిశగా ప్రయత్నము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి కొండపల్లి అనసూయ, 43వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-</u>**

29/30- 43వ డివిజన్ నందు ప్రతి సందులోనూ కుక్కలు విపరీతముగా వున్నవి. వీటి వలన డివిజన్ ప్రజలు నడవటానికి, సైకిల్ మీద, మోటార్ సైకిల్ మీద వెళ్ళటానికి భయపడుచున్నారు. అనేక మంది కుక్కలు కరచి, హాస్పిటల్‌కి వెళ్తున్నారు. అలాగే నగర వ్యాప్తంగా ఈ సమస్య వున్నది. కావున ఈ సమస్యకు తక్షణమే పరిష్కారం చూపవలసినదిగా కోరుచున్నాను.

30/31- 43వ డివిజన్ నందు కుందేటి వారి వీధిలో కార్పోరేషన్ వారు కమ్యూనిటీ హాలు నిర్మాణము పిల్లర్ల వరకు వచ్చి ఆగినది. అచ్చట గతంలో వున్న బిల్డింగ్‌లో కార్పోరేషన్ వారి ట్యాక్స్ వసూలు కేంద్రం, కార్పోరేషన్ వారి హాస్పిటల్ మరియు ఆయుర్వేదిక్ హాస్పిటల్, గ్రంథాలయం మరియు శానిటరీ ఆఫీసులు వుండేవి. అచ్చట స్థానికుల అభ్యంతరముల వలన కమ్యూనిటీ హాలు వద్దని గతంలో వున్నటువంటి కార్పోరేషన్ వారి ఆఫీసులనే పునర్:నిర్మించాలని దీని వలన డివిజన్ ప్రజలందరికి ఉపయోగపడుతుందని కనుక తక్షణమే అచ్చట భవన నిర్మాణము ప్రారంభించవలసినదిగా కోరుచున్నాను.

31/32- పేద వారికి ఉపయోగపడాలనే ఉద్దేశ్యముతో విజయవాడ నగరములో కార్పోరేషన్ వారు "కర్మల షెడ్డు" లు ఏర్పాటు చేసియున్నారు. కానీ వీటి లీజుదారులు ఇష్టానుసారముగా అద్దెలు వసూలు చేయుచున్నారు. కావున, పేద వారికి అందుబాటులో ఉండే విధముగా రెంట్‌లూ వుండాలని, అలాగే లీజుదారుడు అద్దె ఎంత అనేది బోర్డు ద్వారా ప్రజలకు తెలిసేటట్లుగా ఏర్పాటు చేయాలని కోరుచున్నాను.

**<u>శ్రీ చెన్నుపాటి గాంధి, 13వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-</u>**

32/33- 13వ డివిజన్‌లోని మున్సిపల్ కాలనీ మెయిన్ రోడ్డు, బందరు రోడ్డు నుండి గుప్తా కళ్యాణ మండపము రోడ్డు ముందుగా వెళ్ళే రోడ్డు చిన్నదిగా వున్నది, కావున దానిని 40 అడుగుల రోడ్డుగా వెడల్పు చేయుటకు గాను చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

33/34- 13వ డివిజన్ జ్యోతి కన్వెన్షన్ ప్రక్కన ఫీడర్ రోడ్డు మీద గల బాలాజీ వైన్స్ వలన స్థానికులు, చుట్టు ప్రక్కల ప్రజలకు, పగలు రాత్రి అనే తేడా లేకుండా వాహనములను సైడు రోడ్డుపై పార్కుచేసి ప్రజలకు యిబ్బందులు కలుగజేయుచున్నారు. తక్షణమే సదరు షాపుకు నిరభ్యంతర పత్రము రద్దుపరచి, తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

34/35- 13వ డివిజన్‌లో ఎక్కడా మెర్క్యూరీ ల్యాంపులు ఏర్పాటు చేయలేదు. ఎన్నిసార్లు అడిగినప్పటికీ ల్యాంపులు కొరత అని చెప్పుచున్నారు. కనుక డివిజన్‌లో అవసరమైనచోట్ల మెర్క్యూరీ ల్యాంపులు, ట్యూబ్ లైట్లు మరియు సెట్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

35/36- 13వ డివిజన్‌లోని బెంజి సర్కిల్ నందు గల ఆంజనేయస్వామి గుడి వద్ద నుండి ఎస్.వి.ఎస్. కళ్యాణ మంపడము వరకు (పటమటలంక వెళ్ళు మెయిన్ రోడ్డు) గల ఫీడర్ రోడ్డు నందు ఎటువంటి లైట్లు లేనందున, మహిళల మెడలో ఆభరణములు దోచుకుంటున్న సంఘటనలు అనేకం జరిగినవి. కనుక తక్షణమే అవసరమైన లైట్లు ఇరు ప్రక్కలా ఫీడరు రోడ్లకు ఫకీరుగూడెం నుండి లారీ ఓనర్స్ అసోసియేషన్ హాల్ వరకు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

సెక్రటరీ (FAC),
విజయవాడ నగరపాలక సంస్థ.

టు
అందరు వార్డు మెంబర్లకు మరియు ఎక్స్-అఫిషియో మెంబర్లకు.
నకలు:- మేయరు గారికి,
,, డిప్యూటీ మేయరు గారికి,
,, అందరు సూపరింటెండెంటులకు,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి మరియు అందరు అధికారులకు,
,, కమీషనర్ గారి టేబుల్‌నకు,
,, నోటీసు బోర్డునకు.

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88(జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు**

oOo

**శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి, 49వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

36/37- 49వ డివిజన్‌లో పాత రాజ రాజేశ్వరీపేటలో ఉర్దూ స్కూలు భవనం క్రింద భాగంలో, పై భాగంలో కమ్యూనిటీ హాలు వుంటుంది. అక్కడి ప్రజలు కమ్యూనిటీ హాలు నందు ఏదైనా శుభకార్యములు వగైరా జరుపుకునేటపుడు వంటశాల లేక ఇబ్బందులు పడుచున్నారు. మరియు మంచినీటి కుళాయి కూడా లేక ఇబ్బందులుపడుచున్నారు.

కావున, వంట శాల నిర్మాణము మరియు మంచి నీటి కుళాయి ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

37/38- ది.9-2-2015న జరిగిన కౌన్సిల్ సమావేశములో తీర్మానము నెం.128/704 నందు 49వ డివిజన్ పాత రాజ రాజేశ్వరీపేటలో N.T.R. గారి విగ్రహం ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించినాను. సదరు అంశమును పూర్తి సమాచారముతో తదుపరి సమావేశమునకు సమర్పించవలసినదిగా వాయిదా వేసినారు.

కావున, పాత రాజ రాజేశ్వరీపేటలో ఎర్ర కట్ట (ధనేకుల వెంకటేశ్వర రావు ర్యాంపు) కు ఎడమ ప్రక్కన గానీ , కుడి ప్రక్కన గానీ, ట్రాఫిక్‌కు ఆటంకము లేకుండా మా సొంత ఖర్చులతో N.T.R. గారి విగ్రహం ఏర్పాటు చేసుకొనుటకు అనుమతిని కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

38/39- 42వ డివిజన్ పరిధిలోని జింఖానా స్విమ్మింగ్ పూల్ నందు ది.11-04-2015న జరిగిన దుస్సంఘటన చాలా దారుణమైనది. తాటాకుల మనీష్ (9 సం.) అనే బాలుడు, నేషనల్ చాంపియన్ కోచ్ నిర్లక్ష్య వైఖరి వల్ల మరణపు హస్తాల్లోకి త్రోయబడ్డాడు. కనుక కార్పోరేషన్ తరపున రూ.10,00,000/-లు నష్టపరిహారము అందజేయాలని ఆ కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి చోడిశెట్టి సుజాత, 17వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

39/40- 17వ డివిజన్‌లో ఉన్న వి.యం.సి. గెస్ట్ హౌస్‌లో ఉన్నటువంటి V.I.P. Suit Rooms ని ప్రతి కార్పోరేటర్‌కి కూడా కేటాయించవలెనని ప్రతిపాదన చేస్తున్నాను. ఈ V.I.P. Suits కేవలం V.I.P. కి మాత్రమే అని అంటున్నారు. కార్పోరేటర్స్‌ని కూడా V.I.Ps.గానే పరిగణించి సదరు V.I.P. Suits ను కార్పోరేటర్స్‌కు కూడా కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. మరియు సదరు గెస్ట్ హౌస్‌లో సరైన బెడ్ షీట్స్ లేవు. రాజధాని అయిన సందర్భములో సదరు గెస్ట్ హౌస్‌ను ఆధునీకరించి అందులోని రూమ్స్‌కి అద్దెలు పెంచి, ప్రతి కార్పోరేటర్‌కి అవసర్థాము లెటర్ పెట్టుకుంటే కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

40/41- 17వ డివిజన్‌లో వున్నటువంటి వై.వి. రావు హాస్పిటల్ రోడ్డు చివర (పిచ్చయ్య వీధి) మరియు నేషనల్ హైవే నెం.5 రహదారిని కలుపుతూ బందరు కాలువ మీద వంతెన నిర్మించవలసినదిగా ప్రతిపాదించటమైనది.

క్రొత్తగా రాజధాని అయిన తరుణంలో బందరు రోడ్డు మీద విపరీతమైన ట్రాఫిక్ పెరిగిపోయి ప్రజలు చాలా ఇబ్బందులకు గురియగుచున్నారు. ఈ సందర్భముగా ప్రజల ఇబ్బందులు గుర్తించి వెంటనే ఈ వంతెన నిర్మాణం చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

41/42- 17వ డివిజన్‌లో వున్నటువంటి వీధి దీపములు వెలుగక ప్రజలు చాలా యిబ్బందులు పడుతున్నారు. సదరు విషయమై అధికారులను అడిగితే స్టాకు లేదని సమాధానం చెపుతున్నారు. L.E.D. Lights వేయిస్తామన్నారు. మరి రియల్ ఎనర్జీ సంస్థ ఏమైంది. ఎందుకు స్టాకు లేదని చెప్తున్నారు. 17వ డివిజన్‌లో స్థానికుల ఇబ్బందులు తెలుసుకొని దీనిమీద తగిన చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి దేవినేని అపర్ణ, 2వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-</u>**

42/43- 2వ డివిజన్‌లోని APIIC Colonyలో గల MIG క్వార్టర్స్ నందు పార్కు స్థలము కలదు. దానిని డెవలప్ చేయుటకు నెల్లి వెంకటేశ్వర రావు గారు తమ తండ్రిగారైన కీ.శే. నెల్లి లక్ష్మణ స్వామి గారి పేరు మీద సొంత ఖర్చులతో డెవలప్ చేయుటకు ముందుకు వచ్చినారు. అందుకు అగు ఖర్చు వారే భరించుటకు అంగీకరించినందు వలన సదరు పార్కును డెవలప్ చేయుటకు వెంకటేశ్వర రావు గారిని అనుమతించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. (యిందుతోపాటు జవహర్ ఆటోనగర్ హౌసింగ్ కాంప్లెక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి విజ్ఞప్తి జతపర్చడమైనది)

43/44- 2వ డివిజన్‌లోని APIIC Colonyలో VMC స్కూల్ ఎదురుగా, EWS క్వార్టర్సుగా ఎదురుగా కామన్ సైటు వున్నది. సదరు సైటును పూల మొక్కలు నాటించి పార్కులాగా అందంగా తీర్చిదిద్దుటకు మరియు వాకింగ్ ట్రాక్ గాను డెవలప్‌చేయుటకు కొసరాజు వెంకటేశ్వర రావు గారు తమ తండ్రిగారైన కీ.శే. కొసరాజు రామారావు గారి పేరుమీద సొంత ఖర్చులతో డెవలప్ చేయుటకు ముందుకు వచ్చినారు. కావున సదరు స్థలమును పైన తెల్పిన విధముగా అభివృద్ధిపరచుటకు కొసరాజు వెంకటేశ్వర రావు గారిని అనుమతించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. (యిందుతోపాటు జవహర్ ఆటోనగర్ హౌసింగ్ కాంప్లెక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి విజ్ఞప్తి జతపర్చడమైనది)

44/45- 2వ డివిజన్‌లోని APIIC Colonyలో NTR సుజల స్రవంతి పథకం క్రింద R.O. వాటర్ ప్లాంట్ పెట్టుటకు గొల్లపూడి నాగేశ్వర రావు గారు దానికి అగు ఖర్చు 9 లక్షల రూపాయలు ఖర్చు చేయుటకు ముందుకు వచ్చియున్నారు. కాబట్టి దీనికి తగిన స్థలమును ఏర్పాటు చేయుటకు వి.యం.సి. వారిని సహకరించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. (యిందుతోపాటు జవహర్ ఆటోనగర్ హౌసింగ్ కాంప్లెక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి విజ్ఞప్తి జతపర్చడమైనది)

**<u>శ్రీ నెలిబండ్ల బాలస్వామి, 21వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-</u>**

45/46- NTR కాంప్లెక్సు నందు షుమారు 119 షాపులు వున్నాయి. గ్రౌండ్ ఫ్లోర్ పార్కింగ్‌కి 1st Floor Shopping Complex గాను వున్నాయి. ఈ NTR కాంప్లెక్సు విజయవాడ నగరం నడి బొడ్డున వున్నది. గవర్నరుపేటలో ఇంత అనువైన ప్రదేశంలో వున్నది. విజయవాడ నగరం రాజధాని అయినది కావున 2nd Floor PPP పద్ధతిలో నిర్మాణముచేసి టెండర్స్ పిలిస్తే 60 : 40 పద్ధతిమీద నగరపాలక సంస్థకు ఆదాయం పెరుగుతుంది మరియు చాలా మందికి జీవనోపాధి కలుగుతుంది. షుమారు 120 షాపులు 2nd Floor లో నిర్మించవచ్చు. కావున సదరు విషయమును ప్రతిపాదన చేస్తున్నాను.

46/47- సివిల్ కోర్టు మెయిన్ గేట్ గోడ ప్రక్కన వున్న టాయిలెట్స్ నిరుపయోగంగా ఉన్నవి. దీనిపై న్యాయవాదులు 103లో కంప్లెయింట్ కూడా ఇచ్చినారు. వీటిని శుభ్రపరచి లేదా Paid Toilets గా అయినా మార్చవలెను. అన్నపూర్ణ ధియేటర్ దగ్గర రామాలయం సమీపంలో వున్న టాయిలెట్స్, గవర్నరుపేట శివాలయం రోడ్డులో టాయిలెట్స్, మ్యూజియం రోడ్డులో టాయిలెట్స్ నిరుపయోగంగా వున్నవి. దుర్గంధం వెదజల్లుచున్నవి. వినియోగించుటకు వీలు లేకుండా ఉన్నది. ఈ ప్రదేశాలలో నిత్యం జన సంచారం ఎక్కువగా వుంటుంది. ప్రజలకు అసౌకర్యంగా వుంటుంది. వాడటానికి వీలులేకుండా ఉన్నది. తక్షణమే వీటిని బాగుచేసి లేదా పెయిడ్ టాయిలెట్స్‌గా అయినా మార్చి ప్రజలకు వాడుకలోకి వచ్చు విధముగా ఏర్పాటు చేయవలెను. దీని వలన కార్పోరేషన్‌కు కూడా ఆదాయం వచ్చును. స్మార్ట్ డివిజన్ అవుతున్న తరుణంలో పలుచోట్ల వున్న టాయిలెట్స్ శుభ్రపరచి పెయిడ్ టాయిలెట్స్‌గా అయినా వాడుకలోనికి తేవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

47/48- 1970వ సం.ములో స్థాపించబడిన విజయ కృష్ణా సూపర్ బజార్ కో-ఆపరేటివ్ డిపార్టుమెంట్‌ను గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నిర్వహిస్తుంది. ఈ సంస్థ అనేక ప్రత్యేక కంపెనీలకు చీఫ్ ఏజెంట్‌గా కూడా వున్నది. G.O.Ms.No.585, dt.18-10-1979 ద్వారా గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌లో వున్న అన్ని లోకల్ బాడీస్‌కు అవసరమైన వస్తువులన్నింటినీ టెండర్ పిలువకుండా విజయ కృష్ణా సూపర్ బజార్ ద్వారా కొనుగోలు చేయాలని జి.ఓ. ఇవ్వడం జరిగినది. ఈ జి.ఓ. ననుసరించి విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్‌కు కూడా నిత్యం అవసరమైన ఫినాయిల్, రోడ్డు ఊడ్చే చీపుళ్ళు, ప్లాస్టిక్ టిన్స్, రిన్ డిటర్‌జెంట్ సోప్స్, కొబ్బరి నూనె, వెహికల్ బ్యాటరీస్, Amplifiers, Lamps, Pen drives, Plastic bins 60 Lts., Tyres for Auto and Trucks Tubes, Mikes (Ahuja), Horns, Nylon rubber, contton glouses, Uniforms, Gum bottles, Tractor Covers, Safety jockets, Apron, dust mosks and any other needs ఇంకా యితర రోజువారీ వాడుకొనే వస్తువులు కార్పోరేషన్‌కు కావలసినవి లభ్యమౌతున్నవి. మార్కెట్టు రేటు కన్నా తక్కువ రేటుకి లభ్యమౌతున్నాయి కాబట్టి కొటేషన్ లేకుండా కొనుగోలు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

(1) G.O.Ms.No.585, dt.18-10-1979 Govt., of A.P.,

(2) Memo Rc.No.7002/Co-op.V(1)/91-6, dt.21-10-94.

**శ్రీమతి బట్టిపాటి సంధ్యా రాణి, 29వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

48/49- విజయవాడ నగరపాలక సంస్థ నందు ది.25-11-1993నకు (212 జి.ఓ.లో నిర్ణయించబడిన కట్-ఆఫ్-డేట్ ప్రకారంగా) ముందుగా అనగా 23 సం.ముల పైబడి వివిధ క్యాటగిరీలో, వివిధ అర్హతలు కల్గియుండి 200 మంది టైమ్ స్కేల్ యన్.యం.ఆర్స్.గా పనిచేయుచూ నేటికీ రెగ్యులరైజ్ కాకుండా కొనసాగుచున్నారు. వీరిలో చాలా మంది చనిపోవుట జరుగుచున్నది. చనిపోయిన వారికి మట్టి ఖర్చులు చెల్లించుటగానీ, వారి కుటుంబ సభ్యులకు ఏ విధమైన జీవనాధారము కలుగజేయుట గానీ, ఎక్స్‌గ్రేషియా గానీ చెల్లించుట జరుగలేదు. కానీ కౌన్సిల్ తీర్మానముల నెంబర్లు: (1) 82, తేది: 4-8-2011; (2) 96, తేది: 03-11-2011; (3) 128, తేది: 12-6-2012; (4) 229, తేది: 20-12-2013 లందు డ్వాక్వా / సి.యం.ఇవై., గ్రూపు వర్కర్లు చనిపోయినపుడు మట్టి ఖర్చులు మరియు వారి కుటుంబ సభ్యులకు ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయుట మరియు కుటుంబ సభ్యులకు ఉద్యోగములను కూడా కల్పించుట జరిగినది.

కావున, పైన తెల్పిన కౌన్సిల్ తీర్మానములను పరిగణనలోనికి తీసుకొంటూ, 10th PRC Report లో కూడా NMRs. ను రెగ్యులరైజ్ చేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుట జరిగినది మరియు G.O.Rt. No.366, తేది: 17-04-1982 ప్రకారము వి.యం.సి. కమీషనర్

గారికి జూనియర్ అసిస్టెంట్ క్యాడర్ వరకు నియామకముచేయు అధికారము వున్నది. పై తెల్పిన పి.ఆర్.సి. రిపోర్టును, జి.ఓ. ప్రకారము కమీషనర్ గారికి గల అధికారమును మరియు పై తెల్పిన కౌన్సిల్ తీర్మానములను పరిగణనలోనికి తీసుకొనుచూ, ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయుటకు మరియు కుటుంబ సభ్యులకు ఉద్యోగములను కల్పించుటకు ప్రభుత్వ అనుమతి అవసరములేదనియూ, ఈ కార్పోరేషన్‌కు టైమ్ స్కేల్ ఎన్.యం.ఆర్స్., చేసిన సేవలను పరిగణనలోనికి తీసుకొంటూ, ది.25-11-1993నకు ముందుగా నియమింపబడి, 5 సం.ములు పూర్తిచేసి, ఆ తదుపరి చనిపోయిన ప్రతి NMRs. / టైమ్ స్కేల్ యన్.యం.ఆర్స్. యొక్క కుటుంబ సభ్యులకు ఉద్యోగము కల్పించవలసినదిగాను, వారి కుటుంబములకు JNNURM స్కీమ్ క్రింద యిళ్ళను కేటాయించవలసినదిగాను మరియు ఎక్స్‌గ్రేషియాగా రూ.1,00,000/-లు మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను (పై తెల్పిన తీర్మానముల కాపీలు జత చేయడమైనది).

**<u>శ్రీమతి పి. ఝాన్సీలక్ష్మి, 18వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-</u>**

49/50- 18వ డివిజన్ నందు గల మొఘల్‌రాజపురం జమ్మి చెట్టు సెంటర్ నుండి సిద్దార్థ నగర్ మీదుగా పిన్నమనేని పాలీ క్లినిక్ వెళ్ళు రోడ్డు బాగా దెబ్బతిని, ప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నారు. కావున, రోడ్డును పునర్ నిర్మించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

50/51- స్థానిక 18వ డివిజన్ నందు గల గిరిపురం బాడవపేట, ఉడ్‌పేట నెహ్రూనగర్, సిద్దార్థ నగర్ నందు గల కొన్ని డ్రైనేజి కాల్వలు పైకిలేపికట్టి వాటికి పైన రాళ్ళు వేయవలసినదిగాను, కొన్ని కల్వర్టులుపైన రాళ్ళు వేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-</u>**

51/52- విజయవాడ నగరం నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని CRDA పరిధిలో ముఖ్య నగరంగా వున్నది. విజయవాడ నగరపాలక సంస్థ రాజధాని నగరమునకు ముఖ్య భూమిక నిర్వహించు ప్రభుత్వ సంస్థగా వున్నది. విజయవాడ నగరపాలక సంస్థలో పనిచేయుచున్న ఉద్యోగ, కార్మికులకు వేతనాలు 010 పద్దు నుండి ట్రెజరీ ద్వారా చెల్లింపు జరుపబడనందున, రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిన హెల్త్ కార్డుల విధానం, ఉద్యోగ పదవీ విరమణ వయో పరిమితి 60 సంవత్సరాలు వర్తింపు వంటి సేవలకు నగరపాలక సంస్థ ఉద్యోగ కార్మికులను అనర్హులుగా గుర్తించి ఆయా సేవలు వర్తింపబడుట లేదు. ఇది చాలా అన్యాయం. కావున రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలలో పనిచేయుచున్న వారికిచ్చే 010 పద్దు విధానాల సమిష్టి ప్రయోజనాలను విజయవాడ నగరపాలక సంస్థలో పనిచేయుచున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులందరికీ వర్తింపబడునట్లు విజయవాడ నగరపాలక సంస్థకు ప్రత్యేక ఉత్తర్వులు యివ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

52/53- విజయవాడ నగరపాలక సంస్థలో పనిచేయుచున్న పర్మినెంట్ రెగ్యులర్ ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మికుల వయో పరిమితి ఆధారంగా ఉద్యోగ విరమణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జరుపబడుచున్నది. ఈ విధానాలనే విజయవాడ నగరపాలక సంస్థలో పనిచేయుచున్న మినిమమ్ టైమ్ స్కేలు NMR కార్మికులకు కూడా వర్తింప చేయుచూ ఉద్యోగ పదవీ విరమణ అమలుజరుపబడుచున్నది. మినిమమ్ టైమ్ స్కేలు, ఎన్.యం.ఆర్. కార్మికులు వయో పరిమితి ఉద్యోగ విరమణకు సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు నగరపాలక సంస్థ కౌన్సిల్ నందు రికార్డు చేయబడలేదు. కాని ఉద్యోగ పదవీ విరమణ అమలుజరుపబడుచున్నది. రాష్ట్ర ప్రభుత్వ పర్మినెంట్, రెగ్యులర్ ఉద్యోగ కార్మికులు, ఉపాధ్యాయులకు వర్తింపబడుచున్న ప్రయోజనకరమైన వివిధ ప్రభుత్వ ఉత్తర్వులు అన్నింటినీ అమలుజరపడంలో లోపం

జరుగుచున్నది. విజయవాడ నగరపాలక సంస్థలో పనిచేయుచున్న మినిమమ్ టైమ్ స్కేలు ఎన్.ఎం.ఆర్. కార్మికులుగా ఉద్యోగ వయోపరిమితి రిటైర్మెంట్ జరుపబడక ముందు ఉద్యోగ విధి నిర్వహణలో కొనసాగించుచూ మరణిస్తున్న వారి కుటుంబ వారసులకు పర్మినెంట్ రెగ్యులర్ ఉద్యోగ కార్మికులకు వర్తింపబడుచున్న కారుణ్య నియామకం (Compassionate Appointment) రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం మరణించి మినిమమ్ టైమ్ స్కేలు ఎన్.యం.ఆర్. కార్మికుల వారసుల కుటుంబ సభ్యులకు కూడా ఉపాధి కల్పిస్తూ ఉత్తర్వులు యివ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

53/54- విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యానవనం, వెహికల్ డిపో, వాటర్ సప్లయ్ భూగర్భ డ్రైనేజీ తదితర విభాగాలలో గత 15 సంవత్సరాల నుండి డ్వాక్రా, CMEY గ్రూపులు వివిధ కార్మిక వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా నియమింపబడి పనిచేయుచున్న కార్మికులకు వేతనాల చెల్లింపు కొరకు స్థాయీ సంఘం తీర్మానం ద్వారా ఒక్క సంవత్సరం కాల పరిమితి వరకు నియమిస్తూ బడ్జెట్ శాంక్షన్ చేయబడుచున్నది. కానీ ఇటీవల 3 నెలల వేతనాల చెల్లింపు వరకు బడ్జెట్ శాంక్షన్ చేయబడక కాంట్రాక్ట్ టెండర్లు ద్వారా తదుపరి నియామకంనకు తీర్మానించడం జరుగుచున్నది. దీనివలన ఆయా కార్మికులు ఉద్యోగ భద్రతపై తీవ్ర భయాందోళనకు గురిఅవుచున్నారు. గతంలో కాంట్రాక్టు విధానాల కొనసాగింపులో కాంట్రాక్టర్లు అనుసరించిన లోప భూయిష్ట విధానాలను పరిశీలించి కార్మికులు చేసిన ఆందోనలు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఆ కాంట్రాక్టు విధానాన్ని స్వస్తి చెప్పి కార్మిక వెల్ఫేర్ అసోసియేషన్‌గా ఏర్పడిన గ్రూపుల్ని కొనసాగించు ఉత్తర్వుల్ని యిచ్చినది. నేడు మరలా బడ్జెట్ శాంక్షన్ సంవత్సరం నుండి 3 నెలలు కాల పరిమితి ఆ భయాందోళనలకు ఆస్కారమైనది. కావున, గతంలో మాదిరిగా వెల్ఫేర్ అసోసియేషన్ గ్రూపుల్ని కొనసాగిస్తూ ఒక్క సంవత్సర బడ్జెట్ శాంక్షన్ చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి షేక్ బీ జాన్ బీ, 36వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

54/55- 36వ డివిజన్ పరిధిలో అబ్దుల్ రహమాన్ వీధి, ఇమాం సాహెబ్ వీధి మరియు లక్ష్మయ్య వీధులలో సి.సి. రోడ్ల నిర్మాణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

55/56- 36వ డివిజన్‌లో ఫోర్‌మెన్ బంగ్లా ప్రాంతం, గాంధీ బొమ్మ ప్రాంతం, నైజాం గేటు సెంటర్ మరియు మహాలక్ష్మి గుడి వీధులలో స్పీడ్ బ్రేకర్ల నిర్మాణం చేయాలని ప్రతిపాదించుచున్నాను.

56/57- 36వ డివిజన్‌లో చాలా రోడ్లలో వాటర్ వర్క్సు వారి రిపేర్ల మూలంగా కానీ, రిలయన్స్ లాంటి సంస్థలు త్రవ్విన గోతులమూలంగా గానీ డివిజన్‌లోని చాలా రోడ్లు గోతులు మయంగా వున్నాయి. సదరు రోడ్లను రిపేరు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

57/58- 36వ డివిజన్‌లో ఎస్.వి. ల్యాంపులు మరియు పోల్స్ యొక్క అవసరం చాలా చోట్ల వున్నది. ముఖ్యంగా రెహమాన్ వీధి, ఏనుగుల వారి వీధి, కట్టావారి వీధులలో వీటి అవసరం చాలా వున్నది. కావున, ఎస్.వి. ల్యాంపులు మరియు స్తంభాలు కొత్తవి వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బుల్లా విజయ కుమార్, 50వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

58/59- విజయవాడ నగరపాలక సంస్థలోని 50వ డివిజన్ ఖుద్దూస్ నగర్ ప్రాంతంలో వివిధ అడ్డ రోడ్లలో వున్న సైడ్ డ్రైన్లు పూర్తిగా పాడైపోయి మురుగు నీరు ప్రవహించటం లేదు. దీనివలన అంటు వ్యాధులు ప్రబలుతున్నవి.

కావున, 50వ డివిజన్ ఖుద్దూస్ నగర్‌లో ప్రతి అడ్డ రోడ్డు నందలి సైడ్ డ్రైన్లు నూతనంగా ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

59/60- విజయవాడ నగరపాలక సంస్థలోని 50వ డివిజన్ కేదారేశ్వరపేట జీరో లైన్ నుండి 8వ అడ్డ రోడ్డు వరకు మంచినీటి పైపులు పూర్వ కాలమునాటివి అయినందున పూర్తిగా పాడై మంచినీటిలో కాలుష్యము ఏర్పడుతున్నది. కావున, జీరో లైన్ నుండి 8వ అడ్డ రోడ్డు వరకు వున్న మెయిన్ మంచినీటి పైపు లైన్ల స్థానములో నూతనంగా మెయిన్ లైన్లు ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించటమైనది.

60/61- విజయవాడ నగరపాలక సంస్థలోని 50వ డివిజన్ ఏలూరు కాల్వ రైతు బజారు ప్రక్కన గల ఖాళీ స్థలము నందు ఖర్మల భవనం నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది. దీని వలన ఆయా చుట్టు ప్రక్కల అందుబాటులో వున్న రెండు మూడు డివిజన్ల పేద ప్రజలకి పూర్తిగా ఉపయోగము వుంటుంది.

కావున, వెంటనే కర్మల భవనం నిర్మాణమునకు తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

61/62- విజయవాడ నగరపాలక సంస్థలోని 50వ డివిజన్ నందు నిర్మించిన దోభిఖానాలో మోటారు పాడైనది. బోరు పూడిక సిలబడిపోయినది. దీని వలన దోభిఖానాపై ఆధారపడి జీవిస్తున్న వారు తీవ్రమైన ఇబ్బందులకు గురిఅవుతున్నారు.

కావున విజయవాడ నగరపాలక సంస్థ 50వ డివిజన్ దోభిఖానాకి మోటారు ఏర్పాటు చేసి, బోరింగ్ పంపులు రిపేరు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి టిప్పరమల్లీ జమలపూర్ణమ్మ, 35 వ వార్డు మెంబరుగారి ప్రతిపాదన:</u>**

62/63- నగర పరిధిలో కుక్కల బెడద విపరీతముగా వుంది. ఈ సమస్య నివారణకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

63/64- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన హెల్త్ సెంటర్స్‌లో పనిచేసే A.N.M.లకు కనీస వేతనము రూ.6000/-లు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

64/65- Roll Back పింఛన్లు 7 నెలలకు మంజూరు చేయడం సంతోషం. కానీ అక్టోబర్ 2వ తేది నుండి యిప్పటి వరకు రావలసిన 7 నెలల బకాయిలు ప్రజలకు అందించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

65/66- RAY (Rajiv Aawas Yozana) పథకం క్రింద పప్పులమిల్లు మరియు యన్.యస్.సి బోస్ నగర్ నందు గృహ నిర్మాణాలు చేపడతామని రెండేళ్లుగా చెపుతున్నారు. త్వరితగతిన ప్రారంభించి పనులు పూర్తి చేసి ప్రజలకు ఇళ్లు మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

66/67- విజయవాడ నగర పరిధిలో ప్రధాన రోడ్డు అయినటువంటి బందరు రోడ్ నందు పోలీసు శాఖ ఏకపక్షముగా బారికేడ్లను ఏర్పాటు చేసినది. దీని వలన వాహన చోదకులు చాలా యిబ్బంది పడుతున్నారు. ప్రజల సౌకర్యార్థము తక్షణమే తొలగించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి టిప్పరమల్లి జమలపూర్ణమ్మ, 35వ వార్డు మెంబరుగారి ప్రతిపాదనలు:**

67/68- పుట్ల వినయ్ కుమార్ స్థానిక 35వ డివిజన్ నివాసితుడు. నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ (ఆర్.జి.యమ్) డిపార్టుమెంటులో 2008 నుండి వర్క్ చేస్తూ ఉండగా స్టాఫ్ ఎక్కువగా వున్నారని మార్చి 2013లో పనిచేస్తూ ఉండగా తొలగించినారు. దయచేసి అతనిని తిరిగి పనిలోకి తీసుకొనవలసినదిగా ప్రతిపాదన కోరడమైనది.

1) పుట్ల వినయ్‌కుమార్‌నకు నగరపాలక సంస్థ ఐడెంటిటీ కార్డు వున్నది.
2) ప్రావిడెంట్ ఫండ్ కూడా జీతములో కట్ చేసినారు.

68/69- మద్దురి రత్నం అనే అతను వెహికల్ డిపోలో అటెండరుగా 2011 నుండి పనిచేస్తున్నాడు. అతని ఆరోగ్య పరిస్థితి బాగోలేక తన ఉద్యోగ విధులకు వెళ్లలేదు. కావున, అతని పై దయవుంచి అతనిని మరల ఉద్యోగములో చేర్చుకోవలసినదిగా నేను ప్రతిపాదన కోరుచున్నాను.

69/70- స్థానిక 35వ డివిజన్‌లో నివశిస్తున్న యమ్.ఈశ్వరరావు, డ్వాక్రా గ్రూపు (డ్వాక్వా, సియమ్‌ఇవై)లో పనిచేస్తూ కొంతకాలము తరువాత మరణించినాడు. కుటుంబాన్ని పోషించే మనిషి అకస్మాత్తుగా మరణించినందున అతని భార్య యమ్.లక్ష్మి తన కుటుంబాన్ని పోషించలేక ఇబ్బందులు పడుచున్నది. కావున, దయ వుంచి ఆమె భర్త ఉద్యోగాన్ని ఆమెకు ఇప్పించగలరని ప్రతిపాదన కోరడమైనది.

70/71- స్థానిక 35వ డివిజన్‌లో నివశిస్తున్న వి.దుర్గారావు, డ్వాక్రా గ్రూపు (డ్వాక్వా, సియమ్‌ఇవై)లో పనిచేస్తూ కొంతకాలము తరువాత మరణించినాడు. కుటుంబాన్ని పోషించే మనిషి అకస్మాత్తుగా మరణించినందున అతని భార్య వి.సంతోషమ్మ తన కుటుంబాన్ని పోషించలేక ఇబ్బందులు పడుచున్నది. కావున, దయ వుంచి ఆమె భర్త ఉద్యోగాన్ని ఆమెకు ఇప్పించగలరని ప్రతిపాదన కోరడమైనది.

71/72- స్థానిక 35వ డివిజన్‌లో గొల్లపాలెం గట్టు రోడ్డులో బూస్టర్ (పంప్ హౌస్) రూము పై కప్పు ఐరన్ రేకులు తుప్పుపట్టి బెజ్జములు (రంధ్రములు) పడి వర్షము నీరు ఎలక్ట్రికల్ మోటర్లపై పడి మోటార్లు రిపేరునకు వచ్చి మోటార్లు చెడిపోవుచున్నవి.

గొల్లపాలెం గట్టు రోడ్డు లోతట్టు ప్రాంతమైనందున వర్షాకాలములో నీరు రూములోకి వచ్చి మోటార్లు మునుగుచున్నవి. మోటార్లు ఎత్తు లేపి పెట్టవలసియున్నది. బూస్టర్ వద్ద పగలు వుండే కార్మికుడు గాని రాత్రి వుండే కార్మికుడు గాని లెట్రిన్ లేక చాలా ఇబ్బంది పడుచున్నాడు. దయచేసి అక్కడే లెట్రిన్ ఏర్పాటు చేయగలరని ప్రతిపాదన కోరడమైనది.

72/73- స్థానిక 35వ డివిజన్‌లో టెలిఫోన్ కేబుల్స్ మురుగునీటి ప్రధాన కాలువ చప్టాలు క్రింద అడ్డముగా వున్నవి. ప్రధాన కాలువలోని చెత్తా చెదారము, ప్లాస్టిక్ సంచులు వగైరా టెలిఫోన్ కేబుల్స్ వలన అడ్డము పడి మురుగునీరు ప్రవహించకుండా చేస్తున్నవి. ఆగిపోయిన నీరు వెనుకకు నెట్టి పల్లపు ప్రాంతము మునిగిపోవుచున్నది. కావున, ప్రధాన మురుగుకాలువ చప్టాలు క్రింద వున్న టెలిఫోన్ కేబుల్స్‌ను తొలగించగలరని ప్రతిపాదన కోరడమైనది.

73/74- స్థానిక 35వ డివిజన్‌లో కొండ ప్రాంతము ఎక్కువగా వున్నది. క్రింది భాగము నుండి కొండపై నివాసితుల ఇళ్ల వరకు త్రాగునీటి పైపులు ప్రతి యింటికి విడివిడిగా వున్నవి. అవి ఒక్కో వీధిలో సుమారు 20 పైపుల వరకు విడివిడిగా వున్నవి. వీటివలన సైడు మురుగు కాలువనకు అడ్డముగా శానిటరీ పనిచేయుటకు ఆటంకముగా చెత్త అడ్డము పడి మురుగు కాలువ నుండి మురుగు నీరు రహదారి పైకి వచ్చుచున్నది. విడివిడిగా వున్న ఈ త్రాగునీటి పైపుల స్థానములో ఒకే త్రాగునీటి లావు పైపు కనెక్షన్‌లు ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

74/75- స్థానిక 35వ డివిజన్‌లో కొన్ని ప్రదేశములలో వాహనములు అతి స్పీడుగా నడుపుట వలన ప్రమాదములు జరుగుచున్నవి. ప్రమాదాలు నివారించుటకు స్పీడు బ్రేకర్లు వేయవలసినదిగా ప్రతిపాదన కోరడమైనది.

1) బైపాస్ రోడ్డు, చిట్టినగర్ ప్రాంతములో 5 చోట్ల
2) కొండ్రు వారి వీధిలో 3 చోట్ల
3) గొల్లపాలెం గట్టు రోడ్డులో 3 చోట్ల వేయుంచగలరని ప్రతిపాదన కోరడమైనది.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37 వ వార్డు మెంబరుగారి ప్రతిపాదనలు:**

75/76- విజయవాడ నగరములో కాలువ గట్ల ప్రక్కన మరియు కృష్ణానది కరకట్ట ప్రక్కన వివిధ కాలనీలను, పూరిపాకలు తొలగించాలని అక్కడ నివసిస్తున్న ప్రజలకి యిచ్చిన నోటీసులు వెంటనే ఉపసంహరించి వారిలో భయాందోళనలు తొలగించాలని, కరకట్ట, కాలువ కట్ట ప్రక్కన నివాసులకి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

76/77- విజయవాడ నగరపాలక సంస్థ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ఈ వేసవి కాలములో తగు ప్రణాళికలు రూపొందించి అభివృద్ధి పరచాలని, ఖాళీగా వున్న టీచర్లను వెంటనే నియమించాలని, విద్యా హక్కు చట్టం ప్రకారము విద్యాభ్యాసం కొనసాగింపునకు విద్యా వాలెంటర్లను కూడా సకాలములో నియమించాలని, క్రొత్తగా ప్రాథమిక పాఠశాలలు, ఎలిమెంటరీ స్కూల్సు అవసరము ఉన్న ప్రాంతాలలో కొత్త స్కూల్సు ఏర్పాటుకి తగు చర్యలు కూడా చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

77/78- విజయవాడ నగరములో మంచినీటి మరియు భూగర్భ డ్రైనేజీ చార్జీలను 7% పెంచినారు. పెంచిన చార్జీలను ఉపసంహరించుచూ కౌన్సిల్ తీర్మానము నెం.58 మరియు 201, తేది:06-08-2014 ప్రకారము తీర్మానమును అమలు జరుపుచూ పెంచిన మంచినీటి, యుజిడి చార్జీల 7 శాతము పెంపుదలను వెంటనే రద్దు చేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

78/79- విజయవాడ నగరములో SC, ST నిరుపేద ప్రజల నివాస ప్రాంతాలు, మురికి వాడలుగా గుర్తించబడిన అనేక ప్రాంతాలలో మునిసిపల్ చట్టం ప్రకారము మురికి వాడలు, SC, ST నివాస ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పనకు బడ్జెట్‌లో ఆయా నిష్పత్తి ప్రకారము కేటాయించబడిన నిధులను ఆ ప్రాంతాలలోనే మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు తయారు చేసి కౌన్సిల్ ముందు ఆ ప్రణాళికలు ప్రవేశపెట్టి అభివృద్ధి చేపట్టాలని, అందుకు అవసరమైన అధికార యంత్రాంగమును, పర్యవేక్షణ సిబ్బందిని నియమించి అభివృద్ధికి కృషి చేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

79/80- విజయవాడ నగరములో వివిధ కారణాల వలన రద్దు చేయబడిన వివిధ రకాల పింఛన్లు మరలా పునరుద్ధరించడం జరిగినది. తిరిగి పునరుద్ధరించబడిన పింఛను లబ్దిదారులకి వారికి న్యాయముగా యివ్వవలసిన పింఛను బకాయిలను కూడా వెంటనే తిరిగి చెల్లించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

80/81- విజయవాడ నగరములో వీధి కుక్కలు నగర ప్రజలను, పిల్లలను కరుచుట వలన నగరప్రజలు తీవ్ర భయాందోళనలకు గురి అవుచున్నారు. కావున, నగరములో వీధి కుక్కలను వెంటనే నిర్మూలించుటకు తగు చర్యలు చేపట్టాలని మరియు నగరములోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్స్ నందు యాంటీ ర్యాబిస్ వాక్సిన్ అందుబాటులో ఉండే విధముగా తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

81/82- విజయవాడ నగరములో వివిధ ప్రాంతాలలో మామిడి కాయలు వివిధ వ్యాపారములు కొనసాగించే హాకర్ల వీధి వ్యాపారులు నుండి బిల్లులు వసూలు చేయు ఆశీళ్లు టెండర్లు పిలిచి వసూలు చేయుచున్నారు. ఆశీళ్లు వసూలు వలన వీధి వ్యాపారులు, హాకర్లు తీవ్ర ఇబ్బందులకు గురిఅవుచున్నారు. కావున, నగరములో వ్యాపారస్తుల నుండి వసూలు కొరకు పిలిచిన అన్నిరకాల ఆశీళ్లు టెండర్లను రద్దు పరచాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి పి.రూప్సీలక్ష్మీ, 18 వ వార్డు మెంబరుగారి ప్రతిపాదన:**

82/83- 18వ డివిజన్ నందు నివాసితులైన దళితుల అభ్యర్ధన మేరకు బరియల్ గ్రౌండ్ కలెక్టర్ గారి ఉత్తర్వులతో M.R.O. గారి ద్వారా పటమటలో కేటాయించడమైనది. కాని, అది భూస్థాపన కార్యక్రమములకు అనువుగా లేనందున కార్పోరేషన్ వారు దానిని శుభ్రపరచి వాటర్ లైన్ వేయించి దళితులకు మేలు చేయాలని ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి బట్టిపాటి సంధ్యారాణి, 29 వ వార్డు మెంబరుగారి ప్రతిపాదన:**

83/84- విజయవాడ నగరపాలక సంస్థ, 29వ డివిజన్ నందు అంగన్‌వాడి బిల్డింగ్ లేకపోవుట వలన అద్దె భవనములో కొనసాగిస్తున్నారు. కృష్ణాజిల్లా ICDS గారి ద్వారా రాష్ట్ర WD & CW, AP వారికి విజ్ఞప్తి చేయగా 10 లక్షలు నిధులు శాంక్షన్ చేయబడినది. భవానీపురం అంగన్‌వాడి సెంటర్ నెం.114, 29వ డివిజన్‌కి సంబంధించి బిల్డింగ్ కొరకు 0.05 సెంట్లు స్థలము కేటాయించాలని LR.No.28/B/2015, dt:02-05-2015న ఉత్తర్వులు యివ్వడమైనది. కావున, లేబర్ కాలనీ ప్రాధమిక మెటర్నటి సెంటర్ ప్రక్కన ఖాళీ స్థలంలో అంగన్‌వాడి బిల్డింగ్ నిర్మాణమునకు కేటాయించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**ది.07-05-2015 గురువారము ఉదయము గం.10.30 ని.లకు జరుగు**
**సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

84/85- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 9వ డివిజనులోని అత్యంత ముఖ్యమైన వైస్కూల్ రోడ్డును బందరు రోడ్డు నుండి పంట కాలువ రోడ్డువరకు ఇదివరకే విస్థరించుట జరిగినది. సదరు రోడ్డును ప్రస్థుత ట్రాఫిక్ అవసరముల దృష్ట్యా పంటకాలువ రోడ్డు నుండి గురునానక్ రోడ్డు వరకు విస్తరించుటకు గాను గౌరవ ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు నిర్ణయించిన మీదట, సదరు రోడ్డుపై ప్రస్థుతమున్న మరియు భవిష్యత్తులో పెరుగు ట్రాఫిక్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని సదరు వైస్కూలు రోడ్డును పంటకాలువ రోడ్డు నుండి గురునానక్ రోడ్డు వరకూ ప్రస్థుతమున్న 7.00 మీటర్ల నుండి రెండు వైపులా 7.50 మీటర్లకు వెడల్పు చేసి హాట్‌మిక్స్ పద్దతిలో బి.టి రోడ్డుగా వేసి సెంట్రల్ డివైడర్, మద్యన గ్రీనరీ

బ్యూటిఫికేషన్ సౌకర్యముతో సహా అభివృద్ధి పరచుటకు రూ.99.95 లక్షలతో అంచనాలు రూపొందించడమైనది.

సదరు రోడ్డు అత్యంత రద్దీతో కూడిన అతి ముఖ్యమైన రోడ్డు అయి ఉన్నందున మరియు రాబోవు రోజులలో మరింతగా పెరుగు ట్రాఫిక్‌ను దృష్టిలో ఉంచుకుని సదరు రోడ్డును వెడల్పు చేయుట అత్యవసరము. మరియు సదరు రోడ్డులు అభివృద్ధి చేయుట వలన జాతీయ రహదారి-5 నుండి ఆటోనగర్, గురునానక్ నగర్, పైప్యూలు రోడ్డు మరియు ఆర్.టి.సి కాలనీ, పి & టి కాలనీ, విజయనగర్ కాలనీలకు వెళ్లు ట్రాఫిక్ ప్రయాణానికి సులువుగా ఉండటయే గాక మిగిలిన నగరపాలక సంస్థ రోడ్లపై వాహనాల ట్రాఫిక్ గణనీయంగా తగ్గుటకు అవకాశం ఉన్నది. కావున పంటకాలవ రోడ్డు నుండి గురునానక్ రోడ్డు వరకూ గల పైప్యూలు రోడ్డును ప్రస్తుతమున్న 7.00 మీటర్ల నుండి రెండు వైపులా 7.50 మీటర్ల వరకు విస్తరించి హాట్‌మిక్స్ పద్ధతిపై బి.టి రోడ్డుగా అభివృద్ధి చేయుటకు గాను అంచనాలు రూ.99.95 లక్షలను జనరల్ ఫండు / గవర్నమెంట్ నిధుల నుండి ఖర్చు చేయుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.

(Rc.EE3- 120311/2015)

85/86- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని జాతీయ రహదారి నెం.5 నుండి ఆటోనగర్ వరకూ గల గురునానక్ రోడ్డును ప్రస్తుత మరియు భవిష్యత్ ట్రాఫిక్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రజల సౌకర్యార్థం గౌరవ ప్రజా ప్రతినిధులు మరియు కమీషనరు గారి ఆదేశముల ననుసరించి సదరు రోడ్డును ప్రస్తుతమున్న 7.00 మీటర్ల వెడల్పు నుండి రెండు వైపులా 7.50 మీటర్ల మేరకు విస్తరించి హాట్‌మిక్స్ పద్ధతిలో బి.టి రోడ్డును అభివృద్ధి చేయుటకు నిర్ణయించిన మీదట రూ.195.80 లక్షలకు అంచనాలు తయారు చేయటమైనది.

జాతీయ రహదారి నెం.5 నుండి ఆటోనగర్ వరకు గల సదరు గురునానక్ కాలనీ రోడ్డు అత్యంత రద్దీతో కూడిన ముఖ్యమైన రోడ్డు కనుక సదరు రోడ్డును విస్తరించుట అత్యంత ఆవశ్యము.

కావున జాతీయ రహదారి నెం.5 నుండి ఆటోనగర్ వరకు గల గురునానక్ రోడ్డును ప్రస్తుతమున్న 7.00 మీటర్ల నుండి 7.50 మీటర్లకు రెండు వైపులా విస్తరించి, దానికి హాట్‌మిక్స్ పద్ధతిలో బి.టి రోడ్డుగా అభివృది పరచుటకుగాను తయారు చేసిన అంచనాలు రూ.195.80 లక్షలకు ఆమోదించి సదరు మొత్తమును జెనరల్ ఫండు / గవర్నమెంట్ నిధుల నుండి ఖర్చు చేయుటకు గాను కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.

(Rc.EE3- 120312/2015)

86/87- శ్రీ గుండారపు హరిబాబు, టి.డి.పి. ఫ్లోర్ లీడరు మరియు 26వ డివిజన్ కార్పొరేటరు గారు, తమ డివిజన్‌లోని కుమ్మరిపాలెం సెంటరు నందు గల డి.యస్.యం. హై స్కూల్ ఎదురుగా వున్న బిల్ కలెక్టర్ కార్యాలయము పాడైపోయినందున దాని స్థానమున తమ సొంత ఖర్చులతో షెడ్డును పునఃనిర్మాణం చేసి, సదరు కొత్త నిర్మాణమునకు వారి తండ్రి గారి పేరును పెట్టుకొనుటకు అనుమతి కోరుతూ ది.28.10.14న కమీషనరు, వి.యం.సి వారికి దరఖాస్తు చేసినారు.

కాలం చెల్లిన పాత బిల్లు కలెక్టరు కార్యాలయమును పడవేసిన దాని స్థానములో నూతన షెడ్డు పునఃనిర్మాణంనకు రూ.4,33,500.00గా అంచనాలు రూపొందించబడి, కమీషనరు వారు పాలనా పరమైన అనుమతి మంజూరు చేసియున్నారు మరియు సాంకేతికపరమైన అనుమతులను కూడా పొందటమైనది.

అధికారుల ఆదేశముల మేరకు, పడవేసిన పాత బిల్లు కలెక్టరు కార్యాలయము స్థానమున, కొత్త షెడ్డు నిర్మాణమును, విజయవాడ నగరపాలక సంస్థ ఇంజనీరింగు అధికారుల పర్యవేక్షణలో సాంకేతిక ప్రమాణముల ప్రకారం, రెండు నెలల వ్యవధిలో తమ స్వంత నిధులలో పూర్తిచేసి విజయవాడ నగరపాలక సంస్థకు స్వాధీనపరచవలసినదిగా శ్రీ గుండారపు హరిబాబు, 26వ డివిజన్ కార్పొరేటరు గారికి ది.03.02.3015న ఎండార్సుమెంటు లేఖ ద్వారా తెలియచేయటమైనది మరియు సదరు నిర్మాణము పూర్తి చేయబడిన తదుపరి విజయవాడ నగరపాలక సంస్థకు స్వాధీనపరిచిన తరువాత వారి తండ్రిగారి పేరు పెట్టు విషయము కౌన్సిల్ ముందుంచబడునని కూడా తెలియచేయడమైనది. ప్రస్తుతము షెడ్డు నిర్మాణము వారి సొంత నిధులతో పూర్తిచేసివున్నారు.

కావున శ్రీ గుండారపు హరిబాబు, టి.డి.పి. ఫ్లోర్ లీడరు మరియు 26వ డివిజన్ కార్పొరేటరు, వారి అభ్యర్ధన మేరకు పున:నిర్మాణం కావించబడిన బిల్లు కలెక్టరు షెడ్డునకు వారి తండ్రిగారైన గుండారపు సోమయ్య గారి జ్ఞాపకార్ధముగా నామకరణ చేయుటకు సదరు విషయమును కౌన్సిల్ వారి ముందువుంచడమైనది.

(Rc.E6-159611/2014)

87/88- విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగంలో పారిశుధ్య నిర్వహణ కొరకు 443 డ్వాక్వా/సియంఇవై గ్రూపులలో సుమారు 3274 మంది వర్కర్లు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.1341, dt.24-5-2013 ప్రకారము విధులు నిర్వహించడం జరుగుతున్నది.

ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థ యందు 2984 మంది వర్కర్లు మాత్రమే విధులు నిర్వహించుచున్నారు. సదరు వర్కర్ల యొక్క జాబితా జతపరచడమైనది. సదరు వర్కర్లు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో పారిశుధ్య పనులు (రోడ్లు ఊడ్చుట, మురుగు కాలువలు శుభ్రము చేయుట, ప్రతి యింటి నుండి బుట్టల ద్వారా చెత్తను సేకరించుట, చెత్తను బిన్నులలో మరియు టిప్పర్లలోకి ఎత్తుట, డ్రెయిన్లు నుండి సిల్టు తీయుట మొదలగు పనులు) చేయుటకు గాను వర్కర్లు గ్రూపులుగా ఏర్పడడమైనది. ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థ యందు పారిశుధ్య పనులు నిర్వహించుటకు గాను సుమారుగా 2984 వర్కర్లు 443 గ్రూపులుగా ఏర్పడి కార్పోరేషను వారు పొందుపరచిన నియమ నిబంధనలకు లోబడి అంగీకార పత్రము సమర్పించి పారిశుధ్య పనులు నిర్వహించడం జరుగుచున్నది.

సదరు గ్రూపుల యొక్క ఒక సంవత్సరము కాంట్రాక్టు పీరియడ్ అనగా ది.1-4-2014 నుండి ది.31-3-2015 వరకు కౌన్సిలు వారి తీర్మానము నెం.2/280, dt. 31-5-2014 ప్రకారము ది.31-3-2015 తో ముగిసినది.

సదరు వర్కర్లకు గవర్నమెంటు వారి మెమో నెం.2795/G2/2013 MA & UD (G2) Dept., dt.22-2-2014 గల ఉత్తర్వుల ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థలో ఔట్ సోర్సింగ్ పారిశుధ్య పనులు నిర్వహించుచున్న వర్కర్లకు ది.1-3-2014 నుండి రూ.8300/- చెల్లించడం జరుగుచున్నది.

సదరు 443 గ్రూపుల యందు విధులు నిర్వహించుచున్న 2984 వర్కర్లకు గాను నెలకు రూ.2.50 కోట్లు చొప్పున వ్యయము అగుచున్నది. కావున సదరు 443 గ్రూపులలో పనిచేయుచున్న 2984 మంది వర్కర్ల కాంట్రాక్టు పీరియడ్‌ను మరియొక మూడు నెలలు అనగా 1-4-2015 నుండి 30-6-2015 వరకు పొడిగించుటకును మరియు ప్రభుత్వము వారి నియమ నిబంధనల ప్రకారము ఆ తదుపరి టెండర్లు పిలిచి పారిశుధ్య పనులను ఔట్‌సోర్సింగ్ సొసైటీలకు అప్పగించు విషయములో తగు నిర్ణయము చేయవలసినదిగా కౌన్సిలు వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F15-113014/2015)

88/89- విజయవాడ నగరపాలక సంస్థ, ఎస్టేటు విభాగము నందలి 457 షాపులకు లీజు కాలము 25 సంవత్సరములు ముగిసినందున మరియు 676 షాపులకుగాను లీజు కాలము 12 సంవత్సరములు ముగిసినందున సదరు షాపులకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము లీజు కొనసాగించుట వీలుపడ నందున సదరు షాపుల లీజు అకౌంట్లు నిర్వహణ సౌలభ్యముగా లేనందున తగిన మార్గదర్శికాలతో కూడిన ఉత్తర్వులను ప్రభుత్వము వారిని కోరవలసినదిగా ప్రతిపాదనలపై 'సత్వరమే తగిన మార్గదర్శకాలతో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించటమైనది.' అని కౌన్సిలు తీర్మానము నెం.574 తేది 14-11-2014 ద్వారా తీర్మానము ఆమోదించినారు.

సదరు తీర్మానము ప్రకారము 12 సంవత్సరములు, 25 సంవత్సరములు లీజు కాలము పూర్తి అయిన షాపుల లీజు కొనసాగింపు విషయములో తగిన మార్గదర్శకములు జారీ చేయవలసినదిగా ప్రభుత్వము వారిని లేఖ ఆర్.సి.ఎన్1-154117/2014 తేది: 29-12-2014 (నకలు జతపరచటమైనది.) ద్వారా కోరటమైనది. సదరు లేఖపై కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారు ఆర్సి.నెం.1148/2015/J1 dt.11-2-2015 (నకలు జత చేయడమైనది) లేఖ ద్వారా 12 సంవత్సరములు, 25 సంవత్సరములు పూర్తి అయిన లీజులపై వివరణ యిచ్చినారు.

సెక్షన్ 277 (4), APMA Act 1965 ననుసరించి మున్సిపల్ కార్పొరేషన్ ఆస్తులపై గరిష్ట లీజు కాలము 25 సంవత్సరములు మాత్రమే నసియూ, HMC Act, 1955 నందలి Provisions ననుసరించి Section 277 (4) of APMA Act నందలి procedure అనుసరించి, ప్రభుత్వము వారి మెమో నెం.18823/J1/ 2008-1/M.A. dt.17-11-2009లో పేర్కొనబడిన ఆదేశములు ననుసరించి షాపులను ఖాళీ చేయించవలెనని పేర్కొనబడినారు.

గౌ. హైకోర్టు నందు లీజులకు సంబందించిన కేసులు పరిష్కారము కొరకు Counter affidavit, Writ Appeals లలో గౌ. హైకోర్టు వారు W.P. No.6354/2009 తేది:25-8-2009 లో జారీ చేయబడిన ఉత్తర్వులు ప్రకారము చర్యలు గైకొనవలసినదిగా పేర్కొనబడినారు.

షాపుల లీజులు కౌన్సిలు వారి ఆమోదముతో ప్రతి 3 సంవత్సరములకు ప్రస్తుతము ఉన్న అద్దెపై 33 1/3% పెంచి 25 సంవత్సరములు వరకు లీజులు కొనసాగించవచ్చును అని తెలియజేసిరి. లీజుల విషయములో C & DMA వారు పైన తెలియజేయబడిన లేఖలో పేర్కొనబడిన మార్గదర్శకాలపై తీసుకొనవలసిన చర్యలు కొరకు ఆఫీసు సూచన చదవటమైనది. (ఆర్.సి.ఎన్1-154117/2014)

89/90- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన వివిధ పాఠశాలలు, ఉన్నత పాఠశాల లందు స్వీపర్లు, వాచ్‌మెన్లు లేకపోవడం వలన ఆయా పాఠశాలలు శానిటేషన్ సమస్యలు ఏర్పడుచున్నవి. అలాగే కొన్ని పాఠశాలలు ఆకతాయిలకు, అసాంఘిక చర్యలకు నిలయాలుగా మారుచున్నవి. కావున, నగరపాలక సంస్థకు చెందిన అన్ని పాఠశాలలు, ఉన్నత పాఠశాలల లందు స్వీపర్లు, వాచ్‌మెన్లను నియమించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుచూ శ్రీ కోలపల్లి గణేష్, కో-ఆప్షన్ మెంబర్ గారు ది.21-1-2015న ప్రతిపాదించినారు.

సదరు ప్రతిపాదనపై కౌన్సిల్ వారి తీర్మానము నెం.626, ది.09-02-2015 నందు పూర్తి సమాచారముతో తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా కోరుచూ తీర్మానించియున్నారు.

కౌన్సిల్ వారి తీర్మానము మేరకు ఈ దిగువ ఆఫీసు సమాచారమును పొందుపర్చడమైనది.

నగరపాలక సంస్థ, విజయవాడలోని వివిధ పాఠశాలల్లో పనిచేయుటకు 8 స్వీపరు పోస్టులు గతము నుండి శాంక్షన్ చేయబడి వాటిలో 4 పోస్టులు పదవీ విరమణ మరియు మరణించినందున ఖాళీలు ఉన్నవి. మరియు 184 శాంక్షన్ వాచ్‌మెన్ పోస్టులు కలవు. సదరు పోస్టులలో 81 మంది వివిధ సెక్షన్‌ల యందు మరియు స్కూళ్ల యందు వాచ్‌మెన్‌లుగా పనిచేయుచున్నారు. 103 వాచ్‌మెన్ పోస్టులు పదవీ విరమణ మరియు మరణించినందున ఖాళీలు ఏర్పడినవి. సదరు పోస్టులను ప్రత్యక్ష నియామకము క్రింద భర్తీ చేయుటకు అవకాశము లేనందున కారుణ్య నియామకము క్రింద నియమించుటకుగాను తగు చర్యలు చేపట్టబడునని తెలియపరుచూ కౌన్సిల్ వారికి వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.సి7-114006/2015).

90/91- 2వ డివిజన్ కార్పోరేటర్ శ్రీమతి దేవినేని అపర్ణ గారు కౌన్సిల్ వారి ముందు శ్రీరామ చంద్రా నగర్‌లోని కొంత భాగం, గణేష్ నగర్ కాలనీకి వెళ్ళు రోడ్డు క్రొత్తవి వేసివున్నారు. వీటికి కరెంటు లైన్లు లేవు. కాబట్టి వీలైనంత త్వరలో కరెంటు లైన్లు వేసి వీధి దీపాలు వేయవలసినదిగా ప్రతిపాదించినారు.

ఈ విషయమై కౌన్సిల్ వారు వారి తీర్మానము నెం.449, తేది: 14-11-2014 నందు ఆఫీసు రిమార్కులు కోరియున్నారు.

గణేష్ నగర్, శ్రీరామ చంద్రా నగర్ ప్రాంతములోని రోడ్లకు కరెంటు స్థంభములు మరియు వైర్లు ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ఆర్.సి.ఇ3-138241/2013 ప్రకారము APSPDCL వారికి ప్రతిపాదనలు పంపుట జరిగిది. సదరు ప్రతిపాదన ననుసరించి APSPDCL వారు రూ.2,80,120/-లను డి.డి. రూపములో చెల్లించిన యెడల సదరు పనిని చేపట్టగల వారమని తెలియపరచినారు.

అందుపై కమీషనర్ గారు ఈ మొత్తమును APSPDCL వారు విజయవాడ నగరపాలక సంస్థకు చెల్లించవలసిన బకాయిల నుండి అడ్జెస్టు చేసుకొను విధముగా ఈ పనిని చేపట్టులాగున చర్యలు తీసుకొనవలసినదిగా ఆదేశించినారు.

ఈ విషయమై APSPDCL వారికి లెటర్ వ్రాయడమైనది. APSPDCL వారి నుండి యింకనూ ఎటువంటి సమాధానము రాలేదు.

కావున ఈ విషయము కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(ఆర్.సి.ఇ3-138241/2013)

91/92- 25వ డివిజన్ కార్పోరేటర్ శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు గారు 25వ డివిజన్‌లో కొన్ని కరెంటు స్థంభాల పరిస్థితి బాగోలేదు. చాలా వరకు తుప్పుపట్టి కూలిపోవడానికి సిద్ధంగా వున్నాయి. వాటి స్థానంలో కొత్త స్తంభాలు నిర్మించాలని మరియు డివిజన్‌లో కొన్ని వీధి దీపముల స్థంభాలకు డోమ్‌లు లేవు. వీధి లైట్లు ఒకసారి రిపేరు చేసిన తరువాత మరల 2, 3 రోజులలోనే మరల పనిచేయడం లేదు. లూజు కనెక్షన్ల వలన ఈ పరిస్థితి వస్తుంది. కనుక వాటిని సమర్ధవంతంగా పనిచేయించవలెనని కోరియున్నారు.

తుప్పుపట్టిన స్థంభాల గురించి విద్యుత్ శాఖ వారిని సంప్రదించి, వారిచే కొన్ని స్థంబములను మరమ్మత్తులు చేయించుట జరిగినది. మిగిలినవి త్వరలో బాగుచేస్తామని విద్యుత్ శాఖ అధికారులు తెలియపర్చినారు. వెలగని వీధి దీపములను వెలిగించుట జరిగినది. కవర్లు ఏర్పాటు చేయుటకు కొనుగోలు చేయవలసి ఉన్నందున మరియు LED లైట్లు ఏర్పాటు చేయుటకు చర్యలు చేపట్టుట వలన ప్రస్తుతం యధావిధిగా ఉండటం జరిగినది. గౌ. కార్పోరేటర్ గారు అంగీకార పత్రం ఇచ్చినారు.

కావున ఈ విషయమును కౌన్సిల్ వారి ముందుంచటమైనది.

(ఆర్.సి.ఇ3-103876/2015)

92/93- కౌన్సిల్ వారి తీర్మానము నెం.735, తేది: 9-02-2015ను చదవడమైనది.

శ్రీ పల్లెం రవికుమార్, 22వ వార్డు మెంబర్ గారు తమ ప్రతిపాదన యందు 22వ డివిజన్ నందు శానిటేషన్ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిని సైడు కాలువలు విరిగిపోయి పూర్తిగా పాడైపోయినవని, కావున శానిటేషన్ వ్యవస్థను పునరుద్ధరించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించియున్నారు. సదరు ప్రతిపాదనపై కౌన్సిల్ వారి తీర్మానము నెం.735, తేది: 09-02-2015 నందు ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది.

యిందుపై తెలియచేయునది ఏమనగా ఎలక్షన్ డివిజన్ నెం.22 మరియు శానిటరీ డివిజన్ 17 నందు ప్రతినిత్యము పారిశుద్ధ్యము కార్యక్రమములు సక్రమముగానే నిర్వహించడం జరుగుచున్నది. సదరు శానిటరీ డివిజన్ యందు వున్న సైడ్ కాలువల యందు ఉన్న చెత్తను ప్రతినిత్యము సంబంధిత పారిశుద్ధ్య కార్మికులచే శుభ్రము చేయించుట జరుగుచున్నది. డంపర్ బిన్నుల నుండి చెత్తను డంపర్ ప్లేజర్స్ ద్వారా తరలించిన పిదప సదరు డంపర్ బిన్‌ల చుట్టూ బ్లీచింగ్ పౌడరు చల్లుట కూడా జరుగుచున్నది. సదరు డివిజన్లలోని సైడు కాలువలు పూర్తిగా పాడైపోయినందున వాటిని సత్వరమే రిపేరు చేయించవలసిన ఆవశ్యకత ఉన్నది. సదరు విషయముపై సంబంధిత ఇంజనీరింగ్ సెక్షన్ వారికి తెలియపరచడం జరిగినది. ఇంజనీరింగ్ సెక్షన్ వారు సదరు సైడు కాలువలను పునరుద్ధరించుటకు చర్యలు గైకొనవలసియున్నది. సదరు విషయము ఆఫీసు వారికి తెలియచేయడమైనది.

(Rc.F9-110929/2015)

93/94- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని అవుట్ డోర్ ప్రకటనల పన్ను ద్వారా పెచ్చు ఆదాయం పొందుటకు గాను ప్రైవేటు సంస్థలకు ప్రకటనల పన్ను వసూలు చేసుకొను హక్కును 2002 సంవత్సరము నుండి టెండర్-కం-బహిరంగ వేలము ద్వారా కేటాయించబడుచున్నది. ఆ ప్రకారం ది.1-12-2002 నుండి 30-11-2007 వరకు ఐదు సంవత్సరముల పాటు M/s. Supra Ads వారికి ప్రతి సంవత్సరము 10% పెంపుదలపై తిరిగి ది.1-12-2007 నుండి 30-11-2010 వరకు M/s సుప్రాయాడ్స్ వారికి ప్రతి సంవత్సరము 15% పెంపుదలపై ది.1-12-2010 నుండి 30-11-2013 వరకు ప్రతి సంవత్సరము 15% పెంపుదలపై ది.1-12-2013 నుండి 31-3-2014 వరకు 20% పెంపుదలపై M/s ప్రకాష్ ఆర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి టెండర్-కం-బహిరంగ వేలము ద్వారా కాంట్రాక్ట్ ఇవ్వబడినది. ప్రభుత్వము వారి రాష్ట్ర ప్రకటనల పన్ను పాలసీ పై తుది నిర్ణయం తీసుకొనియుండనందున తిరిగి ది.1-4-2014 నుండి 31-3-2015 ఒక సంవత్సరము వరకు టెండర్-కం-ఓపెన్ ఆక్షన్ ద్వారా M/s ప్రకాష్ ఆర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి రూ. 9.0 కోట్లకు ప్రకటనల పన్ను వసూలు కాంట్రాక్టు ఇవ్వబడినది. సదరు కాంట్రాక్టు ప్రకారం M/s. ప్రకాష్ ఆర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు నెలకు రూ.75,00,000/-(డెబ్బై ఐదు లక్షల రూపాయలు) చొప్పున మొత్తం రూ.9.0 కోట్లు చెల్లించియున్నారు.

M/s ప్రకాష్ ఆర్ట్స్ కాంట్రాక్టు కాల పరిమితి ది.31-3-2015తో ముగిసియున్నది. ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రకటనల పన్ను పాలసీపై ఎటువంటి నిర్ణయం తీసుకొనియుండలేదు. కావున మరియొక సంవత్సర కాలానికి అనగా ది.1-4-2015 నుండి 31-3-2016 వరకు ప్రకటనల పన్ను వసూలు కాంట్రాక్టు కొరకు రూ.18.00 కోట్లు అప్‌సెట్ విలువగా నిర్ణయించి ది.18-3-2015న టెండరు నోటిఫికేషన్ ఈనాడు, హిందూ దిన పత్రికలలో రాష్ట్ర ఎడిషన్స్ లో ప్రచురించగా ఈ క్రింది తెలిపిన సంస్థలవారు టెండర్ షెడ్యూల్స్ కొనుగోలు చేసియున్నారు.

1. M/s ప్రకాష్ ఆర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, విజయవాడ.
2. M/s ప్రకాష్ మీడియా కార్పొరేషన్, విజయవాడ.
3. అనీల్ పబ్లిసిటీస్, మచిలీపట్నం.
4. సైనా అవుట్‌డోర్ మీడియా, విజయవాడ.

అయితే టెండర్స్ దాఖలు చేయుటకు చివరి రోజు ది.27-3-15 వరకు ఏ ఒక్క సంస్థ టెండర్సు దాఖలు చేసియుండలేదు.

విజయవాడ నగరం రాజధాని రీజియన్‌లో వున్నందున ప్రకటనల బోర్డులు అన్నియు క్రమపద్ధతి గల జోన్స్ గా నిర్ణయించి అనధికార ప్రకటనల బోర్డులు తొలగించి, వాస్తవంగా ప్రకటనల పన్ను ద్వారా ఆదాయం ఎంతవరకు వచ్చునో మధింపు చేయుటకు సర్వే నిర్వహించబడుచున్నది. ఈ లోపుగా M/s. ప్రకాష్ ఆర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి కాంట్రాక్టు మూడు నెలలు ది.1-4-2015 నుండి ది.30-6-2015 వరకు 11% పెంపుదలపై పొడిగించుటకు సంప్రదింపుల ద్వారా వారి సమ్మతి తీసుకొనడమైనది.

కావున విజయవాడ నగరములోని ప్రకటనల పన్ను వసూలుకు ఒక సంవత్సరము కాంట్రాక్టు ఇచ్చుటకు టెండర్సు రూ.18.00 కోట్లకు టెండర్సు పిలువగా ప్రకటనల సంస్థలు ఎవరూ టెండర్స్ దాఖలు చేసియుండనందున ప్రకటనల బోర్డులను క్రమపద్ధతిలో ఏర్పాటుకు జోన్స్ గా నిర్ణయించి వాస్తవ ఆధాయం మధింపు చేయుటకు సర్వే నిర్వహిస్తున్నందున మూడు నెలలకు అనగా ది.1-4-15 నుండి ది.30-6-15 వరకు M/s. ప్రకాష్ ఆర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి 11% పెంపుదల పై (3 నెలల విలువ రూ.2,49,75,000/-) కాంట్రాక్టు పొడిగింపుపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.జి1-163030/10)

94/95- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారు శ్రీ ప్రదీప్ కుమార్ అగర్వాల్, ఐ.ఏ.యస్ (రిటైర్డు) గారిని 10వ పే రివిజను కమీషనరుగా నియమించినారు. సదరు కమీషనరు వారు చేసిన ప్రతిపాదనలు, సవరణలపై ప్రభుత్వం వారు జి.ఓ.యం.యస్.నెం.46, తేది.30-04-2015న ప్రభుత్వ వారు ఉత్తర్వులను జారీ చేయడమైనది. (సదరు జి.ఒ కాపీ నకళ్లను జతపరచడమైనది).

1) ఫిట్‌మెంట్ బెనిఫిట్‌గా 43%
2) రివైజుడ్ పే స్కేల్సును ది.01-07-2013 నుండి ది.01-06-2014వరకు నోషనల్‌గా అమలు చేయుచూ మరియు ఆర్థిక ప్రయోజనం ది.02-06-2014 నుండి చెల్లించుటకు,
3) ఏప్రియల్ 2015 నుండి నగదు రూపములో సవరించిన జీతభత్యములు చెల్లించుటకు అంగీకరించడమైనది.

సదరు ప్రభుత్వ ఉత్తర్వులను రికార్డు చేయుటకు మరియు అమలు పరచుటకు కౌన్సిలు వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

**(Rc.C6-120905/2015)**

95/96- పే- రివిజన్ కమీషన్ సిఫార్సులను అనుసరించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిచే మంజూరు చేయబడిన డియర్‌నెస్ అలవెన్సు, హౌస్ రెంట్ అలవెన్సు మరియు సిటీ కాంపెన్‌సేటరీ అలవెన్సులకు సంబంధించిన ఈ క్రింది ప్రభుత్వ ఉత్తర్వులను కౌన్సిల్ వారికి ఆమోదము కొరకు ఉంచడమైనది.

1) ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ డిపార్టుమెంటు వారిచే జి.ఓ.యం.యస్. నెం.47, ది.30-04-2015 నందు ది.01.01.2014 నుండి 5.24% కరువు భత్యము మరియు ది.01.07.2014 నుండి 3.668% కరువు భత్యము మంజూరు చేసినారు. ది.01-07-2013 నుండి ది.01-06-2014 వరకు నోషనల్ గానూ, ఆర్థిక ప్రయోజనం ది.02-06-2014 నుండి చెల్లించుటకు, ది.01.04.2015 నుండి నగదు రూపేణా చెల్లించవలెనని జారీ చేసినారు.

2) ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ డిపార్టుమెంటు వారిచే జి.ఓ.యం.యస్. నెం.48, ది.30-04-2015 నందు హౌస్ రెంట్ అలవెన్సును విజయవాడ నగర పాలక సంస్థ ఉద్యోగులకు 20% బేసిక్ పే మీద మంజూరు చేయుచూ రూ.8,000/- నుండి రూ.15000/- వరకు సీలింగ్ పెంచినారు. సదరు ఉత్తర్వులు ది.02-06-2014 నుండి అమలులోనికి వచ్చుననియూ ఏప్రియల్ 2015 నుండి నగదు రూపేణా మే నెల 2015 జీతముతో పాటుగా చెల్లించవలెనని జారీచేసినారు.

3) ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ డిపార్టుమెంటు వారిచే జి.ఓ.యం.యస్. నెం.49, ది.30-04-2015 నందు సిటీ కాంపెన్‌సేటరీ అలవెన్సును ది.02-06-2014 నుండి రివైజు చేసినారు. సదరు ఉత్తర్వులు ది.02-06-2014 నుండి అమలులోనికి వచ్చుననియూ ఏప్రియల్ 2015 నుండి నగదు రూపేణా మే నెల 2015 జీతముతో పాటుగా చెల్లించవలెనని జారీచేసినారు.

పై ప్రభుత్వ ఉత్తర్వులు అమలుపరచుటకు మరియు ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.C6-120905/2015)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

## విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

96/97- విజయవాడ నగరపాలక సంస్థ నందు మొత్తము 17 ఆమోదించబడిన సూపరింటెండెంట్ల పోస్టులు కలవని సదరు పోస్టులను సీనియర్ అసిస్టెంట్ క్యాడర్ వారికి ప్రమోషన్లు యిచ్చుట ద్వారా భర్తీ చేయవలసియున్నదని మరియు (1) శ్రీ జె. నాగేంద్రరావు, సూపరింటెండెంట్ ది.31-01-2015 న పదవీ విరమణ చేసిన కారణముగాను (2) శ్రీ పి. సంపత్ కుమార్, సూపరింటెండెంట్ ది.30-04-2015న పదవీ విరమణ చేసిన కారణముగాను (3) శ్రీ సి.వెంకటేశ్వరరావు, సూపరింటెండెంటు గారు సంవత్సర కాలము పాటు సి.ఆర్.డి.ఎ. డిపార్టుమెంటునకు డిప్యూటేషన్పై వెళ్లినందున (4) శ్రీ బి. సాంబశివరావు, సూపరింటెండెంట్ మరియు (5) శ్రీ కె.పి.కె. సంధ్య, సూపరింటెండెంటు గార్లు ది.31-05-2015న పదవీ విరమణ చేయనున్నందున మొత్తము 5 సూపరింటెండెంట్ల పోస్టులు ఖాళీ కలవని మరియు ప్రస్తుతము ఖాళీగా ఉన్న 3 అసిస్టెంట్ కమీషనర్ పోస్టులను భర్తీ చేయుట మూలముగా ఏర్పడబోయే 3 సూపరింటెండెంట్ల పోస్టులు మరియు మునిసిపల్ కమీషనరు గ్రేడు-2 పోస్టులు భర్తీ చేయుట వలన భవిష్యత్తులో సుమారు 5 సూపరింటెండెంటు పోస్టులు ఖాళీ అగు అవకాశము ఉన్నందున సదరు 5 పోస్టులు కూడా కలుపుకొని మొత్తము 13 సూపరింటెండెంటు పోస్టులు ఖాళీలు వచ్చే అవకాశము కలదు.

ప్రభుత్వము వారి జి.ఓ.యం.యస్. నెం.366, యం.ఎ. అండ్ యు.డి. డిపార్టుమెంటు, తేది.17-04-1982 ప్రకారము సూపరింటెండెంటు మరియు తత్సమాన స్కేలు గల పోస్టులలో నియమించుటకు కౌన్సిలు వారికి అధికారము కలదు.

కావున సీనియారిటీ ప్రకారము ఈ దిగువ తెలిపిన 16 మంది సీనియర్ అసిస్టెంట్లుతో 2014-2015 ప్యానల్ సంవత్సరమునకు ప్యానల్ను తయారు చేయడమైనది.

| వరుస నెం. | పేరు సర్వశ్రీ | పుట్టిన తేది | సీనియర్ అసిస్టెంట్ క్యాడర్లో చేరిన తేది | సామాజిక వర్గము | విద్యార్హతలు | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | యం. విజయలక్ష్మి | 12-10-1962 | 25-8-2003 | OC | B.A., | |
| 2 | కె.వి. రమణ | 1-1-1962 | 25-7-2007 | OC | B.Com. | |
| 3 | ఎస్.జె.ఎల్. నరసింహారావు | 29-5-1959 | 25-7-2007 | OC | M.A., | |
| 4 | కె. లక్ష్మణరావు | 15.6.57 | 25.7.07 AN | SC Mala | B.A. | |
| 5 | డి.పద్మావతి | 15.5.61 | 26.7.07 FN | BC Gowvara | B.Com. | |
| 6 | బి.శ్రీమన్నారాయణ | 12.3.59 | 25.7.07 AN | BC-B Kummari | B.Com. | |
| 7 | జి.వి. సూర్యనారాయణ | 15.2.64 | 25.7.07 AN | BC(D) Yadava | B.Com. | |
| 8 | సి.హెచ్.వి.డి. నాగేశ్వరరావు | 7.1.59 | 24.09.08 | BC-D Mutarasu | B.Com. | |
| 9 | యం.డి. జిక్రియా | 16.2.61 | 12.2.09 AN | OC Muslim | Passed SSC Type E & T (H) passed | |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
|---|---|---|---|---|---|---|
| 10 | యం.నిర్మల జ్యోతి | 10.6.64 | 11.5.09 | OC Kamma | Intermediate Type Higher & Lower (E, T & H) | |
| 11 | పి.వి.యస్. రాఘవేంద్రరావు | 20.8.59 | 12.2.09AN | OC Velama | Passed B.Com. type E & T (H) passed | |
| 12 | బి.రోజ్ | 13.7.61 | 12.2.09 | SC | Passed SSC Type Higher & Lower (Both) Shorthand | |
| 13 | జి.యం.ప్రశాంతి | 6.5.63 | 25.2.09 | BC-(C) Christian | Passed Intermediate Type Higher & Lower (Both) | |
| 14 | ఎ.యు.బి.శర్మ | 14.8.67 | 25.2.09 | OC Brahmin | M.A. | |
| 15 | జి.యస్.యస్. సుశాన్ | 7.4.62 | 25.09.2009 | BC-C Christian | B.A. | |
| 16 | డి.యస్.యస్. శ్రీనివాస్ | 22.8.1967 | 20.05.2010 | OC Brahmin | M.A | |

ప్రభుత్వ నిబంధనల ప్రకారము ప్రమోషన్లలో ఆయా క్యాడర్లలో SC, ST అభ్యర్థుల ప్రాతినిధ్యము వరుసగా 15% మరియు 6% లకు తగ్గకుండా నిర్వహించవలసియున్నదని మరియు ఆ విధముగా మంజూరు చేయబడిన 17 సూపరింటెండెంట్ల పోస్టులకుగాను 3 పోస్టులకు SC సామాజిక వర్గ అభ్యర్థులు మరియు 1 పోస్టునకు ST సామాజిక వర్గ అభ్యర్థి ఉండవలసియున్నదని, ప్రస్తుతము SC అభ్యర్థులు ఇద్దరు ST అభ్యర్థి ఒకరు ఉన్నందున SC క్యాటగిరి నందు మరియొక పోస్టు భర్తీ చేయవలసియున్నది. కానీ ప్రస్తుత వరుస నెం.4 నందు శ్రీ కె.లక్ష్మణరావు, SC అభ్యర్థి అయినందున వారికి ప్రమోషను ఇచ్చిన వెంటనే SC యాడిక్వసీ సంపూర్ణమగును. ప్రస్తుతము 35వ రోష్టరు పాయింటు నుండి ఖాళీలు భర్తీ జరగవలసియున్నది.

కావున, పై పేర్కొనిన 16 మందితో కూడిన జాబితాలోని సీనియర్ అసిస్టెంట్ల జనరల్ ప్యానల్ ఆమోదము కొరకు మరియు సదరు ఖాళీలను భర్తీ చేయుటకు అనుమతి కోరుచున్న ఆఫీసు వారి సూచన చదవడమైనది.

(Rc.C1-38970/1993).

97/98- కానూరు, పెనమలూరు మండలం, కృష్ణాజిల్లా యం.పి.పి.స్కూలు నందు యస్.జి.టి.గా పనిచేయుచున్న శ్రీమతి పి.శిరిషా గారు వారి తల్లిదండ్రులు విజయవాడలో స్థిరనివాసులై ఉన్నందువలన మరియు వారికి ఆమె సేవలు అవసరమైయున్నందని ఆమె సర్వీసును విజయవాడ నగరపాలక సంస్థ ఉపాధ్యాయ సర్వీసుకు బదిలీ చేయుటకు గాను No Objection Certificate కోరియున్నారు.

ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థలో యస్.జి.టి. పోస్టులు ఖాళీగా ఉన్నందు వలన సదరు విషయమై అర్జిదారునకు విజయవాడ నగరపాలకసంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికెట్టు జారిచేయు విషయముపై నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc. K2-112639/15)

98/99- కొండవీటి గ్రామం యడ్లపాడు మండలం, గుంటూరు జిల్లా యం.పి.యు.పి.స్కూలులో పనిచేయుచున్న శ్రీమతి.కె.రూన్సీరాణి, యస్.జి.టి. గారు వారి భర్త విజయవాడ నగరపాలక సంస్థ, కేర్ అండ్ షేర్ స్కూలులో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేయుచున్నందువలన స్పౌస్ కేస్ పై విజయవాడ నగరపాలక సంస్థకు వచ్చుటకు గాను No Objection Certificate కోరియున్నారు.

సదరు విషయమై ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థలో యస్.జి.టి. పోస్టులు ఖాళీగా ఉన్నదని మరియు G.O.Ms.No.932 ది.19.08.2006 లోని ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము స్పౌస్ కేస్ పై బదిలీని అంగీకరించవచ్చును.

కనుక సదరు విషయమై అర్జీదారునకు విజయవాడ నగరపాలక సంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికెట్టు జారీచేయు విషయముపై నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc. K2-112639/15)

99/100- మందాడి గ్రామం, వెలుద్దూర్తి మండలం, గుంటూరు జిల్లా యం.పి.ఇ..స్కూలులో పనిచేయుచున్న శ్రీమతి ఓ.కృష్ణవేణి, యస్.జి.టి. గారు వారి భర్త విజయవాడ నందు జూనియర్ కాలేజీలో లెక్చరర్‌గా పనిచేయుచున్నందువలన స్పౌస్ కేస్ పై విజయవాడ నగరపాలక సంస్థకు వచ్చుటకు గాను No Objection Certificate కోరియున్నారు.

సదరు విషయమై ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థలో యస్.జి.టి. పోస్టులు ఖాళీగా ఉన్నదని మరియు G.O.Ms.No.932 ది.19.08.2006 లోని ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము స్పౌస్ కేస్ పై బదిలీని అంగీకరించవచ్చును.

కనుక సదరు విషయమై అర్జీదారునకు విజయవాడ నగరపాలక సంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికెట్టు జారిచేయు విషయముపై నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc. K2-112639/15)

100/101- జగ్గయ్యపేట, జగ్గయపేట మండలం, కృష్ణా జిల్లా యం.పి.పి.యస్. స్కూలులో పనిచేయుచున్న శ్రీమతి బి నాగమణి, యస్.జి.టి. గారు వారి భర్త విజయవాడ నగరపాలకసంస్థ స్కూలులో యస్.జి.టి.గా పనిచేయుచున్నందువలన స్పౌస్ కేస్ పై విజయవాడ నగరపాలక సంస్థకు వచ్చుటకు గాను No Objection Certificate కోరియున్నారు.

సదరు విషయమై ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థలో యస్.జి.టి. పోస్టులు ఖాళీగా ఉన్నదని మరియు G.O.Ms.No.932 ది.19.08.2006 లోని ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము స్పౌస్ కేస్ పై బదిలీని అంగీకరించవచ్చును.

కనుక సదరు విషయమై అర్జీదారునకు విజయవాడ నగరపాలకసంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికెట్టు జారీచేయు విషయముపై నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc. K2-112639/15)

101/102- విజయవాడ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేయుచున్న శ్రీ ఎ.సుధాకర్ గారు వృద్ధులైన వారి తల్లిదండ్రులు వారి స్వగ్రామమైన కృష్ణాజిల్లా వాత్సవాయ్య మండలం, మక్కపేట గ్రామం నందు నివసించుచూ అనారోగ్యముతో బాధపడుచున్నారనియు వారికి అతని సేవలు అవసరమైనందున మరియు అదే మండలంలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేయుచున్న శ్రీ యస్.చలపతిరావు విజయవాడ నగరపాలకసంస్థ ఉపాధ్యాయ సర్వీసుకు

బదిలీ అగుటకు అంగీకారం తెలిపియున్నారు కావున పరస్పర బదిలీ పద్ధతిపై వారి సర్వీసును కృష్ణాజిల్లా సర్వీసుకు బదిలీచేయవలసినదిగా కోరియున్నారు.

కావున సదరు పరస్పర బదిలీ విషయమై పై అర్జిదారునకు విజయవాడ నగరపాలకసంస్థ నుండి నిరభ్యంతర సర్టిఫికెట్టు జారిచేయు విషయముపై నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc. K2-112639/15)

**<u>స్థాయీ సంఘ సభ్యులైన శ్రీ జి.వి.నరసింహారావు, శ్రీమతి గుర్రం కనకదుర్గ, శ్రీ ఆత్కూరి రవికుమార్ మరియు శ్రీ నెలిబండ్ల బాలస్వామి గార్లచే ప్రవేశపెట్టబడిన ప్రతిపాదన:</u>**

102/103- కృష్ణా డిస్ట్రిక్ట్ బ్యాట్‌మింటన్ అసోసియేషన్ వారు దండమూడి రాజగోపాలరావు మున్సిపల్ కార్పోరేషన్ ఇండోర్ స్టేడియం లోపలి భాగంలో గల సౌత్ బ్లాక్ మొదటి అంతస్తు నందు సౌత్ వెస్ట్ కార్నర్ గదిని అప్పటి కమీషనర్లు అయిన శ్రీ రవిబాబు మరియు హరికిరణ్ గార్ల మౌఖిక అనుమతితో జాతీయ స్థాయి టోర్నమెంట్ల నిర్వహణకై దాదాపు రూ.1.5 లక్షల సొంత నిధులతో కార్యాలయమును ఏర్పాటు చేసుకోవటమైనది.

జిల్లాలో బ్యాట్‌మింటన్ క్రీడ విస్తరణకై మరిన్ని టోర్నమెంట్లు, కోచింగ్ క్యాంపులు నిర్వహణ కోసం పూర్తి స్థాయి కార్యాలయమును జిల్లా బ్యాడ్‌మింటన్ సంఘము ఏర్పాటు చేసుకోగోరుచున్నది. దీనికోసమై తన సొంత నిధులతో ఏర్పాటు చేసుకున్నటువంటి కార్యాలయ గదిని పూర్తి స్థాయిలో పర్మినెంట్‌గా అసోసియేషన్‌కు కేటాయించవలనని ప్రతిపాదించుచున్నాము. కార్యాలయ నిర్వహణకు అగు విద్యుత్ బిల్లు మరియు ఇతర మెయింటనెన్స్ ఛార్జీలను కూడా ప్రతి నెల కార్పోరేషన్ వారికి చెల్లించుటకు అసోసియేషన్ సిద్ధముగా వున్నది.

**<u>స్థాయీ సంఘ సభ్యులైన శ్రీ జి.వి.నరసింహారావు, శ్రీ జాస్తి సాంబశివ రావు, శ్రీ ఆత్కూరి రవి కుమార్ మరియు శ్రీ నెలిబండ్ల బాలస్వామి గార్లచే ప్రవేశపెట్టబడిన ప్రతిపాదన:</u>**

103/104- 23వ డివిజన్ కృష్ణలంక అమరజీవి పొట్టి శ్రీరాములు మున్సిపల్ హైస్కూల్ ప్రాంగణములో ప్రభుత్వ జూనియర్ కళాశాల 2014-2015 అకడమిక్ సంవత్సరములో మంజూరు చేయబడి ప్రస్తుతము హైస్కూలు ప్రాంగణములోని ఒక భవనములో నిర్వహించబడుచున్నది. ప్రస్తుతము సదరు కళాశాల భవన నిర్మాణమునకు రూ.2.30 కోట్ల నిధులు మంజూరు చేయబడినవి. సదరు భవన నిర్మాణమునకు స్కూల్ ప్రాంగణములో స్థలం కేటాయించుటకు, కౌన్సిల్ తీర్మానము ద్వారా, రాష్ట్ర ప్రభుత్వ అనుమతికి లోబడి నిర్మాణము చేయుటకు స్థలం కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

సెక్రటరీ (FAC),
విజయవాడ నగరపాలక సంస్థ.

**Council Suppl. Agenda (U/s.88K)–May, 2015**

## విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

104/105- విజయవాడ నగరపాలక సంస్థకు జి.ఓ.యం.యస్.నెం.322 MA, ది.14-06-1994 ద్వారా 3 సర్కిల్స్‌లలో 3 అసిస్టెంటు కమీషనరు పోస్టులు మంజూరు చేయుట జరిగినది. సదరు పోస్టులు గ్రేడు - 2 పోస్టులకు సమానమై ఉండి నగరపాలక సంస్థలో పనిచేయుచున్న మేనేజరు, రెవిన్యూ ఆఫీసర్, అకౌంటెంట్ మరియు అడిషనల్ అక్కౌంటెంట్‌లుగా పనిచేయుచున్న వారి నుండి సీనియారిటీ ప్రాతిపదికపై భర్తీచేయవలసి ఉన్నది. సదరు పోస్టులు ప్రస్తుతము 16150-42590 పే స్కేల్సు నందు కలదు.

అదే విధముగా సదరు పోస్టులు మంజూరైనది మొదలుగా భర్తీ చేయుట జరుగుచున్నది. సదరు పోస్టులు సూపరింటెండెంటు పోస్టుకంటే పై కేడరు అయినందున కౌన్సిలు వారి ఆమోదము అయిన తరువాత ప్రభుత్వము వారిచే నియామకము చేయవలసిఉన్నది. ప్రస్తుతము నగరపాలక సంస్థ నందు మంజూరైన 3 అసిస్టెంటు కమీషనర్లు పోస్టులు ఖాళీగా ఉన్నందున సదరు పోస్టులకు ఫీడరు కేటగిరి అయిన మేనేజరు, రెవిన్యూ ఆఫీసరు, అకౌంటెంట్ / అడిషినల్ అకౌంటెంట్‌లుగా పనిచేయుచున్న ఈ క్రింది వారితో ప్యానల్ తయారు చేసి కౌన్సిలు వారి ఆమోదముతో ప్రభుత్వము వారిని భర్తీ చేయవలసినదిగా కోరవచ్చును.

| | |
|---|---|
| 1) శ్రీమతి సి.హెచ్.అనసూయా దేవి, | మేనేజరు, |
| 2) శ్రీ పి.సుధాకర్, | రెవిన్యూ ఆఫీసరు, |
| 3) శ్రీ తుమ్మల శ్రీనివాసరావు, | అకౌంటెంట్ |
| 4) శ్రీ కె.వి.సత్యనారాయణ | అడిషినల్ అకౌంటెంట్ |

ప్రభుత్వ నిబంధనల ప్రకారము 5 క్యాడరు పోస్టులు దాటిన ప్రమోషన్లలో ఆయా క్యాడర్లలో SC, ST అభ్యర్థుల ప్రాతినిద్యము వరుసగా 15% మరియు 6% లకు తగ్గకుండా నిర్వహించవలసియున్నది కానీ పై తెలిపిన అసిస్టెంటు కమీషనరు 3 పోస్టులు అయినందున సదరు రిజర్వేషనరు నిబంధనలు వర్తించవు.

పై ప్యానల్‌ను ప్రభుత్వము వారి ఆమోదము కొరకు పంపుటకుగాను కౌన్సిలు వారి అనుమతి కోరుతూ వ్రాసిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C1-38970/93).

105/106- అధ్యక్షులు, శ్రీ కనకదుర్గ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగు సొసైటీ లిమిటెడ్ రివైజుడు ULP No.03/94, R.S. No.357/1A, 357/2A, 358/1(p) మరియు 366/2(P) గుణదల వి.జి.టి.యం. ఉడా వారిచే లేఅవుట్ అప్రూవల్ అయినటువంటి లే-అవుటును, రిజర్వుడు ఓపెన్ స్పేస్, రోడ్లను విజయవాడ నగరపాలక సంస్థ వారు స్వాధీనపరచుకొని లే-అవుటును రిలీజ్ చేయవలసినదిగా కోరియున్నారు.

ఇందుపై సదరు లే-అవుటును గ్రౌండుపై అప్రూవుడు రివైజుడు ULP No.03/94, లే-అవుటు ప్రకారము పరిశీలించగా సదరు లే-అవుటు మొత్తము విస్తీర్ణం 12.96 ఎకరములుగా వున్నది. అందు రోడ్లు మరియు మూడు చోట్ల రిజర్వుడు ఓపెన్ స్పేస్ చూపిస్తూ ఒక ఓపెన్ స్పేస్ లే-అవుటునకు దక్షిణం వైపున A.c 0.589 లే-అవుటు మధ్య భాగమున A.c. 0.4616 మరియు లే-అవుటునకు ఉత్తరం వైపు మాస్టరు ప్లాను 60'-0" వెడల్పు రోడ్డునకు ఆనుకొని A.c 0.0374 మొత్తము కలిపి A.c.1.0880 cents. అప్రూవుడు లే-అవుటు యందు ప్లాటు నెం.1,12,19,59,60,65,66 ల నందు బిల్డింగు పర్మిషనులు మంజూరు చేస్తూ 10% ఓపెన్ స్పేస్ చార్జీలు A.c.0.4256 స్థలమునకు వసూలు

చేయబడినది. లే-అవుటు ప్రకారము అందు 10% క్రింద వసూలు చేసిన స్థల విస్తీర్ణము A.c. 0.4256 మినహాయించగా మొత్తం లే-అవుటు స్థల విస్తీర్ణము 12.5344 నకు 10% కు గాను 1.088 సెంట్లు (8.68%) మాత్రమే వదిలినారు. ఇంకనూ 1.32% వదలవలసియుండగా ఉడా వారు సదరు లే-అవుటు నందు ప్లానులు ప్రతిపాదించినప్పుడు ఆ సమయమున 1.32% ఓపెన్ స్పేస్ చార్జీలు ప్రతి ప్లాటు వారికి వసూలు చేసుకొనవలసినదిగాను మరియు రోడ్లు ఏర్పాటు చేయనందున ప్లాను మంజూరు చేయునప్పుడు రోడ్డు వేయుటకు చార్జీలు వసూలు చేయవలసినదిగా ULP No.03/94, అప్రూవుడ్ లే-అవుటునందు కండీషన్స్ పేర్కొనియున్నారు.

లే-అవుటును రిలీజు చేయుటకు కౌన్సిల్ యందు ఉంచుటకు ముందుగా లే-అవుట్ ప్రకారం రోడ్లు, డ్రైనులు, వాటర్ సప్లై, ఎలక్ట్రికల్‌నకు సంబంధించి లే-అవుటు యజమాని లే-అవుటు రూలు ప్రకారము ఏర్పాటు చేయవలసియున్నది. తదుపరి లే-అవుట్ ప్రకారం 10% రిజర్వుడు ఓపెన్ స్పేస్ స్థలమునకు ఫెన్సింగు వేసివున్న పిదప కౌన్సిల్ యందు వుంచి కౌన్సిల్ వారి ఆమోదము పొంది, వారి ఆమోదము మేరకు 10% రిజర్వుడు ఓపెన్ స్థలము మరియు రోడ్లు నిమిత్తము వదిలిన స్థలమును విజయవాడ నగరపాలక సంస్థకు రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ ద్వారా ఇచ్చిన తదుపరి లే-అవుట్ రిలీజ్ చేయనగును.

ఇందు నిమిత్తం నగరపాలక సంస్థ ఇంజనీరింగు విభాగములోని మంచినీటి సరఫరా విభాగము వారి నోట్ నందు ది.3-2-2015 న ప్రతిపాదిత లేఅవుట్ పరిసర ప్రాంతములో ప్రజలందరు మంచినీటి కొరకు భూగర్భ జలములపై ఆధారపడి నివసించుచున్నారని అందుపై ప్రతిపాదిత లేఅవుట్ ప్రాంతములో నీటి సరఫరా సౌకర్యము ఏర్పాటు చేయు విషయములో నిరభ్యంతర సర్టిఫికెటు ఇచ్చు విషయము ఉత్పన్నము కాదని తెలియజేసియున్నారు.

విజయవాడ నగరపాలక సంస్థ ఇంజనీరింగు విభాగములోని పబ్లిక్ వర్క్సు విభాగము వారి నోట్ నందు ది.5-5-2015 న ప్రతిపాదిత లేఅవుట్ నందు సొసైటీ వారు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా గ్రావెల్ రోడ్లు నిర్మాణము చేసియున్నారు. మరియు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా కచ్చా డ్రైన్లు ఏర్పాటు చేసియున్నారని తెలియజేసియున్నారు.

ది.31-1-15 న గల A.P.S.P.D.C.L., గుణదల వారి సర్టిఫికెటు నందు ప్రతిపాదిత లేఅవుటు నందు ఎలక్ట్రికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సదుపాయము వీధి దీపాలకు సంబంధించిన వైరింగుతో సహా ఏర్పాటు చేసియున్నారని సర్టిఫై చేసియున్నారు.

సదరు సొసైటీ వారు ప్రతిపాదిత లేఅవుటునకు సంబంధించిన ఓపెన్ స్పేస్ స్థలములకు ఫెన్సింగు వేసియున్నారు.

అందుపై సదరు సొసైటీ వారు పై సదుపాయములకు సంబంధించిన ఫోటోలను కూడా సమర్పించియున్నారు.

కావున శ్రీ కనకదుర్గా కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగు సొసైటీ లిమిటెడ్ రివైజుడు ULP No.03/94, R.S.No. 357/1A, 357/2A, 358/1(p) మరియు 366/2(P) గుణదల వి.జి.టి.యం. ఉడా వారిచే లేఅవుట్ అప్రూవల్ అయినటువంటి లే-అవుటులోని రోడ్లు మొత్తం విస్తీర్ణం షుమారు ఎ.2.90 సెంట్లు మరియు లేఅవుట్ ఓపెన్ స్పేస్ (ఖాళీ స్థలం) మొత్తం ఎ.1.0880 సెంట్లు రిజిస్టర్డు గిఫ్ట్ డీడ్ ద్వారా స్వాధీనపరచుకొనుటకు కౌన్సిల్ వారి ఆమోదం కోరుచూ ఉంచిన ఆఫీసు నోటు చదవడమైనది.

(ఆర్.సి.జి2-144750/13)

సెక్రటరీ (FAC),
విజయవాడ నగరపాలక సంస్థ.

## ది.07-05-2015 గురువారము ఉదయం గం.10.30 ని.లకు జరిగిన విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములు

### సభ్యుల హాజరు

1. శ్రీ కోనేరు శ్రీధర్,
   మేయరు మరియు సభాధ్యక్షులు.
2. శ్రీ గోగుల వెంకట రమణా రావు,
   డిప్యూటీ మేయరు.
3. శ్రీమతి పిన్నమనేని శివరంజని.
4. శ్రీమతి అపర్ణ దేవినేని
5. శ్రీ బొప్పన భవకుమార్
6. శ్రీమతి దాసరి మల్లేశ్వరి
7. శ్రీమతి కంచర్ల నాగ వెంకట శేషారాణి
8. శ్రీమతి షేక్ సహేరా బాను
9. శ్రీమతి దోమకొండ జ్యోతి
10. శ్రీ జాస్తి సాంబశివరావు
11. శ్రీ మహమ్మద్ నజీర్ హుస్సేన్
12. శ్రీమతి కొత్త రమాదేవి.
13. శ్రీ చెన్నుపాటి గాంధీ
14. శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్
15. శ్రీ కావటి దామోదర రావు
16. శ్రీ మద్దా శివ శంకర్
17. శ్రీమతి చోడిశెట్టి సుజాత
18. శ్రీమతి పాల ఝాన్సీలక్ష్మి
19. శ్రీమతి కోసూరు శైలజ
20. శ్రీ నెలిబండ్ల బాలస్వామి
21. శ్రీ పల్లెం రవికుమార్
22. శ్రీ గొరిపర్తి వెంకట నరసింహారావు
23. శ్రీ చందన సురేష్
24. శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు.
25. శ్రీ గుండారపు హరిబాబు
26. శ్రీ షేక్ హబీబుల్లా
27. శ్రీ యేదుపాటి రామయ్యా
28. శ్రీమతి బత్తిపాటి సంధ్యా రాణి
29. శ్రీమతి గుర్రం కనకదుర్గ
30. శ్రీమతి నాగోతి నాగమణి
31. శ్రీమతి కొరకాని అనురాధ
32. శ్రీ వెనుతురిమిల్లి హరనాధ స్వామి
33. శ్రీమతి సుకాషి సరిత
34. శ్రీమతి టిప్పరమల్లి జమల పూర్ణమ్మ
35. శ్రీమతి షేక్ బీ జాన్‌బి
36. శ్రీమతి గాదె ఆదిలక్ష్మి
37. శ్రీ కొణపర్తి వెంకటేశ్వర రావు
38. శ్రీ ఉత్తమ్‌చంద్ భండారీ
39. శ్రీ షేక్ ఆసిఫ్
40. శ్రీమతి పైడిమాల సుభాషిణి
41. శ్రీ ముప్పా వెంకటేశ్వర రావు
42. శ్రీమతి కొండపల్లి అనసూయ
43. శ్రీ కాకు మల్లికార్జున యాదవ్
44. శ్రీ ఆత్కూరి రవికుమార్
45. శ్రీ పిన్నంరాజు త్రిమూర్తి రాజు
46. శ్రీ గండూరి మహేష్
47. శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల
48. శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి
49. శ్రీ బుల్లా విజయ కుమార్
50. శ్రీమతి కోటిబోయిన దుర్గా భవాని
51. శ్రీమతి ఎరుబోతు శ్రావణి
52. శ్రీమతి మహ్మద్ కరీమున్నీసా
53. శ్రీమతి పిరియా జగదాంబ
54. శ్రీమతి బుగత ఉమామహేశ్వరి
55. శ్రీ నందెపు జగదీష్
56. శ్రీమతి పైడి తులసి
57. శ్రీమతి అవుతు శ్రీ శైలజ

<u>కో- ఆప్టెడ్ సభ్యులు</u> :

1. శ్రీ సిద్దెం నాగేంద్ర రెడ్డి
2. శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి
3. శ్రీమతి కొక్కిలిగడ్డ దేవమణి
4. శ్రీ మహ్మద్ ఫాతుల్లా

<u>ఎక్స్-అఫిషియో సభ్యులు</u> :

1. శ్రీ బొడ్డు నాగేశ్వర రావు, ఎం.ఎల్.సి.,

సభకు గౌరవ మేయరు శ్రీ కోనేరు శ్రీధర్ గారు అధ్యక్షత వహించినారు.

**<u>సంతాప తీర్మానములు:</u>**

1) ఇటీవల తీవ్ర భూకంపం సంభవించి నేపాల్ దేశములో సుమారు 6,000 వేల మంది పైబడి ప్రజలు చనిపోయినారు, వారితోపాటు భారతదేశములో కూడా సుమారు 70 మంది మృతి చెందినారు. వారి మృతికి తీవ్ర విచారము వ్యక్తం చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ నగరపాలక సంస్థ సంతాపం తెలియజేస్తుంది.

2) ఆంధ్రప్రదేశ్‌లోని పర్వతా రోహకుడు మస్తాన్‌బాబు ఆకస్మిక మరణం పట్ల నగరపాలక సంస్థ విచారము వ్యక్తం చేస్తూ సంతాపం తెలియజేస్తుంది.

3) ఇటీవల విజయవాడ నగరపాలక సంస్థ గాంధీనగర్ స్విమ్మింగ్ పూల్ నందు పడి చనిపోయిన బాలుడు తాటాకుల మనీష్ మృతి పట్ల తీవ్ర విచారము వ్యక్తం చేస్తూ సంతాపం తెలియజేస్తుంది.

1/2 ధృవపరచడమైనది.

2/3 ప్రశ్నలు - సమాధానాలు

శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ గారు ప్రశ్నోత్తరాల సమయములో గౌరవ మేయరు గారి రూలింగ్స్ పాటించనందున, వీరిని సభ నుంచి సస్పెండ్ చేయుట జరిగినది.

3/4 సదరు స్థలమును హాకర్సు జోన్‌గా గుర్తిస్తూ, హాకర్సు జోన్ ఏర్పాటుకు కేటాయిస్తూ తీర్మానించడమైనది.

4/5 ఇప్పటికే అనధికారకముగా గుడి, మసీదు ఉన్నందున పూర్తి స్థాయి పరిశీలన జరిపి చర్చి కూడా ఏర్పాటు చేయుటకు గౌరవనీయ మేయరు గారి అధ్యక్షతన అన్నీ పార్టీల ఫ్లోర్ లీడర్లతో కూడిన కమీటీని ఏర్పాటు చేస్తూ తీర్మానించడమైనది.

5/6 ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

6/7 శ్రీమతి జి.జాన్సీ, అడ్వకేట్ గారిని స్టాండింగ్ కౌన్సిల్ లాయరుగా ది:31-07-2015 వరకు కొనసాగించుటకు, స్టాండింగ్ కౌన్సిల్ అడ్వకేట్‌ను తక్షణమే నియమించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

7/8 ఈ ప్రతిపాదన అంశము తదుపరి చర్యలు నిమిత్తము సిఆర్‌డిఎకు బదలాయించవలసిన అవసరము లేదని స్థలమునకు బదులు స్థలమును తీసుకొని ఓపెన్ స్పేస్ నుండి లోపలకు వెళ్లుటకు అప్రోచ్ రోడ్ ఏర్పాటు చేసి వినియోగపు హక్కు కలుగచేయవలసినదిగా తీర్మానించడమైనది.

8/9 ఎ.క్లాస్, బి.క్లాస్, సి.క్లాస్ రోడ్లుగా కాక థియేటర్ల యొక్క స్థితిని బట్టి ఐనాక్స్, మల్టీఫ్లక్స్ థియేటర్లను (ఒక్కొక్క స్క్రీన్‌కు) ఎ.క్లాస్‌గా, ఎ.సి థియేటర్లను బి.క్లాస్‌గా, నాన్ ఎ.సి థియేటర్లను సి.క్లాస్‌గా వర్గీకరించి ప్రస్తుతము ఉన్న రేట్లపై 50% పెంపుదలతో పెంచిన రేట్లను నిర్ధారిస్తూ ది:01-04-2015 నుండి వసూలు చేయుటకు తీర్మానించడమైనది.

9/10 నగరపాలక సంస్థ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా (రద్దు అయిన ఉడా) ప్రసుతము సిఆర్‌డిఎ వారికి చెల్లించే స్థితిలో లేనందున మినహాయింపును ఇవ్వవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

10/11 ఆఫీసు సూచనను ఆమోదించడమైనది.

11/12 తదుపరి సమావేశమునకు వాయిదా వేయుటమైనది.

12/13 ఆఫీసు సూచనను ఆమోదించడమైనది.

13/14, 37/38 విగ్రహాల ఏర్పాటుకు అనుమతి లేనందున ఈ ప్రతిపాదనను అమలు చేయటం సాధ్యం కాదని తీర్మానించడమైనది.

14/15, 60/61 ఇరిగేషన్ వారి అనుమతి పొందిన పిదప కౌన్సిల్ నందు ఉంచవలసినదిగా తీర్మానించడమైనది.

15/16 మరియొకసారి ప్రభుత్వము వారికి లేఖ వ్రాయవలసినదిగా, ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చిన పిదప పరిశీలించి తదుపరి చర్యలు తీసుకొనవలసినదిగా అధికారులను కోరుతూ తీర్మానించడమైనది.

16/17, 8/19, 20/21, 21/22 ప్రస్తుతము ఉన్న ఎయిర్‌టెక్ మిషన్లకు అవసరమైన జెట్‌లు కొనుగోలుతో పాటు, 2 కొత్త ఎయిర్‌టెక్ మిషన్లు కొనుగోలు చేయవలెనని, 21/22 అంశములోని లైన్ల మార్పుకు అగు ఖర్చును వార్షిక ప్రణాళికా నిధులతో చేపట్టుటకు తీర్మానించడమైనది.

17/18 వర్మి కంపోస్ట్ కేంద్రము ఉన్నది ఉన్నట్లుగా ఉంచి దాని ప్రక్కనే ఉన్న ఖాళీ స్థలమును మినరల్‌వాటర్ ప్లాంట్‌ను నిర్మించుటకు కేటాయించవలసినదిగా తీర్మానించడమైనది.

19/20 హైకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం పార్కులలో శాశ్వత కట్టడాల నిర్వహణ సాధ్యం కాదని, ప్రస్తుత అంశము కోర్టులో ఉన్నందున ఈ ప్రతిపాదన అమలు సాధ్యం కాదని తీర్మానించడమైనది.

22/23 జి.ఓ.యం.యస్ నెం.33ను రికార్డు చేయడమైనది.

23/24 పై రెండు ప్రాంతాలలోనే కాక బస్టాండ్ వద్ద, పశువుల ఆసుపత్రి జంక్షన్ వద్ద మొత్తము నాలుగు చోట్ల సబ్‌వేల నిర్మాణము చేపట్టవలసినదిగా జాతీయ రహదారుల వారిని కోరతూ తీర్మానించడమైనది.

24/25 ఆఫీసు రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

25/26 అవసరమైన కార్యక్రమాల అమలుకు తరచూ సమావేశములు జరుగుచున్నందున తీర్మానము అవసరము లేదు

26/27 ఆఫీసు రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

27/28 రాష్ట్రప్రభుత్వ ఉత్తర్వులకు లోబడి మాత్రమే ఖాళీ స్థలాల పన్ను వసూలు చేయుటకు తీర్మానించడమైనది.

28/29 దుబారా ఖర్చు తగ్గించుటకు ల్యాండ్ లైన్ల ఫోన్లను నియంత్రించడమే కాక అవసరమైన చోట్ల కేవలం ఇన్ కమింగ్ కాల్స్ వచ్చేలాగా చర్యలు చేపట్టవలసినదిగా కమీషనరు గారిని కోరుతూ తీర్మానించడమైనది.

29/30, 62/63, 80/81 కుక్కల నియంత్రణకు పశ్చిమంలో ఏర్పాటు చేసిన ఆపరేషన్ సెంటర్ మాదిరిగానే సెంట్రల్ మరియు తూర్పు నియోజక వర్గాలలో కూడా 2 ఆపరేషన్ సెంటర్లు ఏర్పాటు చేయటంతోపాటు పూర్తి స్థాయి నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టవలసినదిగా కమీషనరు గారిని కోరుతూ తీర్మానించడమైనది, ప్రభుత్వ ఆసుపత్రిలో యాంటీ ర్యాబిస్ వ్యాక్సిన్‌ను అందుబాటులో ఉంచవలసినదిగా సంబంధిత అధికారులను కోరుతూ తీర్మానించడమైనది.

30/31 ప్రస్తుతము నిర్మాణంలో ఉన్న భవనమును పూర్తి చేసి నగరపాలక సంస్థ కార్యాలయములు ఏర్పాటు చేయవలసినదిగా తీర్మానించడమైనది.

31/32 నగరపాలక సంస్థ నిబంధనల ప్రకారం కర్మల భవనములు, కమ్యూనిటీ హాల్స్, కళ్యాణ మండపముల లీజుదారులు ఒక రోజుకు చెల్లించవలసిన అద్దెను తప్పనిసరిగా గోడలపై రాసే విధముగా చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

32/33 తక్షణమే చర్యలు చేపట్టి రోడ్ వెడల్పు చేయుటకు తీర్మానించడమైనది.

33/34 ప్రజలకు ఆటంకం లేకుండా వాహనముల నిలుపుదలను అరికట్టుటకు చర్యలు చేపట్టవలసినదిగా పోలీస్ అధికారులను, వైన్ షాపు తరలించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ఎక్సైజ్ శాఖ వారిని కోరుతూ తీర్మానించడమైనది.

34/35, 35/36, 41/42, 57/58 అవసరమైన యం.వి ల్యాంపులు, ట్యూబ్ లైట్లను నగరపాలక సంస్థ నిధులతో కొనుగోలు చేసి బిగించుటకునూ సదరు సొమ్మును రియల్ ఎనర్జీ సంస్థ నుండి మినహాయించుటకును, క్రొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు విద్యుత్ శాఖ వారిని కోరుతూ తీర్మానించడమైనది.

36/37 తక్షణమే వంటశాల నిర్మాణముతో పాటు, మంచినీటి పైప్‌లైనును కూడా ఏర్పాటు చేయుటకు తీర్మానించడమైనది.

38/39 స్విమ్మింగ్ పూల్ నందు పడి మరణించిన తాటాకుల మనీష్ అను బాలునకు తగిన నష్టపరిహారం అందజేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

39/40 గెస్ట్ హౌస్‌లోని వి.ఐ.పి సూట్ రూములను కార్పొరేటర్లకు కూడా ఒకరోజు రూ.1,000/-లు అద్దె చొప్పున కేటాయిస్తూ, మిగిలిన గెస్ట్ హౌస్‌లోని రూములకు కూడా ఎ.సిలు ఏర్పాటు చేసి ఆధునీకరించవలసినదిగా, సదరు రూములను కార్పొరేటర్లకు ఒకరోజుకు రూ.500/-లు అద్దె చొప్పున, బయట వారికి రూ.750/-లకు కేటాయిస్తూ తీర్మానించడమైనది.

40/41 లబ్బీపేట, పిచ్చయ్య వీధి (వై.పి రావు హాస్పిటల్ రోడ్)ని నేషనల్ హైవే 5 రహదారిని కలుపుతూ బందరు కాలువ మీద వంతెన నిర్మించుటకు తీర్మానించడమైనది.

42/43
43/44
44/45
45/46
ఆఫీసు రిమార్కులు కోరుతూ పూర్తి సమాచారముతో తదుపరి కౌన్సిల్ నందు ఉంచుటకు తీర్మానించడమైనది.

46/47 స్వచ్ఛ భారత్ నిధులతో మరమ్మతులు నిర్వహించుటకు తీర్మానించడమైనది.

47/48 నగరపాలక సంస్థకు అవసరమైన వస్తువులను పెద్ద ఎత్తున కొనుగోలు చేసే విధానములో టెండరు ద్వారా కొనుగోలు చేయుచున్నందున టెండరు విధానములో పాల్గొనవలసినదిగా సదరు సూపర్ బజార్ వారిని కోరుతూ తీర్మానించడమైనది.

48/49 తదుపరి సమావేశమునకు వాయిదా వేయడమైనది.

49/50
50/51
54/55
58/59
పూర్తి సమాచారముతో తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించడమైనది.

51/52 ఈ ప్రతిపాదనపై ది:06-08-2014వ తేదీన తీర్మానము నెం.296/296 ద్వారా గతములో తీర్మానించటమైనది. కనుక గతములో చేసిన తీర్మానముతోపాటు ఈ తీర్మానమును కూడా కలిపి గవర్నమెంట్ వారికి పంపవలసినదిగా తీర్మానించటమైనది.

52/53 తదుపరి సమావేశమునకు వాయిదా వేయడమైనది.

53/54
87/88
ప్రభుత్వము వారి మెమో నెం.2795/G2/2013 MA & UD (G2) Dept., dt.22-02-2014 గల ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయుటకు, పాత విధానము మాదిరిగానే ఒక సంవత్సర కాల పరిమితితో ప్రతి సంవత్సరము రెన్యువల్ చేయుచూ 443 డ్వాక్రా, సి.యం.ఇ.వై., గ్రూపులతో పారిశుద్ధ్య మొదలగు పనులు నిర్వహించుటకు తీర్మానించడమైనది.

55/56
74/75
ట్రాఫిక్ & స్పోర్ట్సు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.

56/57 కార్పోరేటరుకు కేటాయించిన ప్రత్యేక నిధులతో పనులు చేయుటకు తీర్మానించడమైనది.

59/60
61/62
పూర్తి సమాచారముతో తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించడమైనది.

63/64 హెల్త్ సెంటర్స్‌లో పనిచేసే ఏ.ఎన్.యమ్‌లకు కనీస వేతనము రూ.6,000/-లు చెల్లించుటకు NHM వారిని కోరతూ తీర్మానించడమైనది.

64/65, 79/80 ఏడు నెలల పింఛను బకాయిలను కూడా పింఛనుదారులకు విడుదల చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరతూ తీర్మానించడమైనది.

65/66 రే పథకము నిధులు విడుదల కాగానే పప్పుల మిల్లు ఏరియాలో పబ్లిక్ హెల్త్ వారిని కుందావారి కండ్రిక బోస్ నగర్‌లో లబ్దిదారుల పర్యవేక్షణలో పనులు చేపట్టవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

66/67 ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ సలహా సంఘం సభ్యులతో పాటు గౌరవ నగరపాలక సంస్థ మేయరు, ట్రాఫిక్ & స్పోర్ట్స్ కమిటీ ఛైర్మన్, అన్ని పార్టీ సభ్యుల ఫ్లోర్ లీడర్లతో సమావేశము ఏర్పాటు చేసి వారిచ్చే సలహాలు, సూచనలు పరిగణనలోనికి తీసుకొని అమలు చేయవలసినదిగా పోలీస్ శాఖ వారిని కోరుతూ తీర్మానించడమైనది.

67/68, 68/69 పూర్తి సమాచారముతో తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించడమైనది.

69/70, 70/71 కారుణ్య నియామకము క్రింద డ్వాక్వా మరియు సియంఇవై గ్రూపులలో చనిపోయిన వారి ఉద్యోగములను వారి వారసులకు ఇవ్వవలసినదిగా తీర్మానించడమైనది.

71/72, 73/74 పూర్తి సమాచారముతో తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించడమైనది.

72/73 విజయవాడ నగరములోని అన్ని డివిజన్లలో మురుగు నీటి ప్రవాహమునకు అడ్డంగా ఉన్న టెలిఫోన్ కేబుల్స్‌ను ప్రవాహమునకు అడ్డంగా లేకుండా సరిచేయవలసినదిగా బి.యస్.యన్.ఎల్ వారిని కోరుతూ తీర్మానించడమైనది.

75/76 అభివృద్ధి పనులను దృష్టిలో ఉంచుకొని ముఖ్యముగా కనకదుర్గ గుడి వద్ద ఫ్లై ఓవర్ నిర్మాణమునకు మరియు ఇతరత్రా అవసరాలకు మాత్రమే ఇళ్లను తొలగించి ప్రత్యామ్నాయా ఇళ్లు కేటాయించాలని, మిగిలిన ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ఏర్పాటు చేయుటకు తీర్మానించడమైనది.

76/77 ఇప్పటికే పాఠశాలలలో మౌలిక సదుపాయాల అమలుకు చర్యలు చేపట్టబడుచున్నవనియూ ఎంతమంది టీచర్లు, విద్యావాలంటీర్లు ఎన్ని క్రొత్త పాఠశాలలు అవసరమో తీసుకోవలసిన చర్యలను తెలుపుతూ పూర్తి సమాచారముతో తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించడమైనది.

77/78 7% పెంచిన మంచినీటి చార్జీలను తక్షణమే తగ్గిస్తూ ది:06-02-2014 తేదీన చేసిన తీర్మానము నెం.58/58, 201/201లతో పాటు ఈ తీర్మానమును కూడా అమలు చేయాలని తీర్మానించడమైనది.

78/79 SC, ST పేదల బస్తీలలో అభివృద్ధి కింద విడుదలయిన నిధులను, డివిజన్‌కు కేటాయించిన నిధులను జరుగుతున్న పనులను గౌరవ సభ్యులందరికి తెలియజేయవలసినదిగా తీర్మానించడమైనది.

81/82 పాత విధానములోనే ఆశీళ్లు వసూలు చేయుటకు తీర్మానించడమైనది.

82/83 SC, ST నిధులతో, రామలింగేశ్వర్‌నగర్ క్రైస్తవుల శ్మశాన వాటికను శుభ్రపరిచి నీటి సదుపాయము కల్పించవలసినదిగా తీర్మానించడమైనది.

83/84 ప్రభుత్వ ఉత్తర్వులకు లోబడి అంగన్‌వాడి కేంద్రమునకు స్థలము కేటాయించవలసినదిగా తీర్మానించడమైనది.

84/85 }
85/86 } ఆఫీసు వారి సూచనను ఆమోదించడమైనది.

86/87 "విజయవాడ నగరపాలక సంస్థ బిల్ కలెక్టర్ కార్యాలయమును శ్రీ గుండారపు హరిబాబు పున:నిర్మించినారు. కనుక వారి తండ్రి కీ.శే. శ్రీ గుండారపు నోమయ్య గారి జ్ఞాపకార్థం బిల్ కల్క్టర్ కార్యాలయమునకు కీ.శే. శ్రీ గుండారపు నోమయ్య" గారి పేరున నామకరణం చేయుటకు తీర్మానించడమైనది.

88/89 ప్రభుత్వ లేఖలోని మార్గదర్శకాల ప్రకారము 12 సంవత్సరముల కాలపరిమితి ముగిసిన షాపు లీజుదారులకు కౌన్సిల్ వారి ఆమోదముతో ప్రతి మూడు సంవత్సరములకు 33 1/3 శాతం పెంచి 25 సంవత్సరముల వరకు లీజు కొనసాగించుటకునూ, 25 సంవత్సరముల కాల పరిమితి ముగిసిన లీజుదారులను తొలగించుటకునూ, 25 సంవత్సరాలు పూర్తి అయిన లీజులపై కోర్టులో ఉన్న కేసులను పరిష్కరించుటకు, మధ్యంతర ఉత్తర్వులను తొలగించుటకు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ వారికి CDMA వారి లేఖలో పేర్కొనబడిన సూచనలను ఆఫీసు ద్వారా అందించుటకు తీర్మానించడమైనది. 25 సంవత్సరాలు పూర్తి అయిన షాపుల లీజుదారుల కోర్టు కేసులు పరిష్కరించిన తదుపరి షాపు అద్దె బకాయిలు, అపరాధ రుసుములు, సేవా పన్నులు పూర్తిగా వసూలు చేయుటకు ఆఫీసు వారిని తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

89/90 కారుణ్యనియామకము క్రింద స్కూల్ స్వీపర్లు, వాచ్‌మెన్ పోస్టులను తక్షణమే నియమించుటకు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

90/91 APSPDCL వారితో మరియొక సారి సంప్రదింపులు జరుపవలసినదిగా తీర్మానించడమైనది.

91/92 ఆఫీసు వారి సూచనల ప్రకారం MV ల్యాంపులకు కవర్లు కొనుగోలు చేయుటకు, LED బల్బులు అమర్చుటకు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

92/93 అంచనాలు రూపొందించి తదుపరి సమావేశము నందు ఉంచుటకు తీర్మానించడమైనది.

93/94 ఆఫీసు సూచనను ఆమోదించడమైనది.

94/95 రికార్డు చేయటంతో పాటు అమలు పరచుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

95/96 ప్రభుత్వ ఉత్తర్వులను అమలు పరచుటకు ఆమోదించడమైనది.

96/97 ఆఫీసు వారి సూచనను ఆమోదించడమైనది.

97/98
98/99
99/100
100/101
101/102
102/103
} తదుపరి సమావేశమునకు వాయిదా వేయడమైనది.

103/104 రాష్ట్ర ప్రభుత్వము అనుమతికి లోబడి జూనియర్ కాలేజి నిర్మాణము కొరకు స్థలము కేటాయించుటకు తీర్మానించడమైనది.

104/105 ఆఫీసు వారి సూచన ఆమోదించడమైనది.

105/106 ఆఫీసు వారి సూచన ఆమోదించడమైనది.

**గౌరవ మేయర్ గారి ప్రకటనతో సాయంత్రం గం.6.10 ని.లకు సమావేశము ముగిసినది.**

సం./- జి.నాగరాజు,
అదనపు కమీషనర్ (జనరల్)
మరియు సెక్రటరీ (FAC),
విజయవాడ నగరపాలక సంస్థ.

సం./- కోనేరు శ్రీధర్,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

// నకలు //

సెక్రటరీ (FAC),
విజయవాడ నగరపాలక సంస్థ.